# నివాస్ న్యూస్

## తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 06 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, డాక్టర్. ప్రకాష్ జాదవ్, గురువారం.27 .11.2025 పేజీలు : 7 వెల : రూ.4

















# నివాస్ న్యూస్

## తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 06 ఎడిటర్ : బజ్జుర్ల శ్రీనివాస్, డాక్టర్. ప్రకాష్ జాదవ్, గురువారం.27 .11.2025 పేజీలు : 7 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

## నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి











## కొన్ని దేశాల్లో బలహీన వర్గాలకు, మహిళలకు ఓటు హక్కు ఇవ్వలేదు.



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ నవంబర్ 26**

ఓటు హక్కు కల్పించని చోట పోరాటాలు చేసి ఓటు హక్కు సాధించారు. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించిన ఏకైక దేశం భారత్. ఒక గిరిజన మహిళ దేశ రాష్ట్రపతిగా ఎంపికైన పరిస్థితి భారత్‌లోనే ఉంది. రాజ్యాంగం ప్రాథమిక హక్కులతో పాటు ప్రాథమిక బాధ్యతలు కూడా ఇచ్చింది. చాలామంది హక్కులపైనే మాట్లాడుతారు.. బాధ్యతలపై మాట్లాడరు. అనుకున్న లక్ష్యం నెరవేరాలంటే కష్టపడాల్సిందే : సీఎం చంద్రబాబు

## అసెంబ్లీలో చర్చలు వాస్తవాలతో సాగాలి ఫ్రస్టేషన్‌తో కాదు.



**అమరావతి నివాస్ నవంబర్ 26**

ఆవేశాలు, ఎమోషన్లు నియంత్రించుకుంటేనే ప్రజాస్వామ్యాన్ని కాపాడగలం.లి మాక్ అసెంబ్లీని ప్రతి ఏటా కొనసాగిస్తాం.. చిన్నారుల విజయంలో తల్లిదండ్రుల కృషి ఎంతో ఉంటుంది. 'వన్ క్లాస్-వన్ టీచర్' విధానాన్ని తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నాం. మహిళలను కించపరిచే వ్యాఖ్యలను ఎవరూ వాడొద్దు. చిన్నతనం నుంచే రాజ్యాంగం గురించి తెలిసేలా చేయాలి : మంత్రి నారా లోకేష్

## దేశ ప్రజలకు ప్రధాని మోదీ బహిరంగ లేఖ



**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 26**

దేశ ప్రజలకు ప్రధాని మోదీ బహిరంగ లేఖ రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని దేశ ప్రజలకు ప్రధాని మోదీ బహిరంగ లేఖ రాశారు. ప్రతి పౌరుడు తమ ఓటు హక్కును వినియోగించుకొని రాజ్యాంగాన్ని బలోపేతం చేయాలని విజ్ఞప్తి చేశారు. నేడు పాత పార్లమెంట్ భవనంలో జరిగే ప్రత్యేక కార్యక్రమానికి రాష్ట్రపతి సారథ్యం వహించనున్నారు. దీనికి ఉపరాష్ట్రపతి, ప్రధాని, కేంద్ర మంత్రులు హాజరుకానున్నారు. 2015 నుంచి ఏటా నవంబర్ 26వ తేదీని రాజ్యాంగ దినంగా జరుపుకుంటున్నారు.

## ఐరాసకు జిన్‌పింగ్ అభినందనలు

**నివాస్ న్యూస్ ప్రతినిధి**

బీజింగ్ : పాలస్తీనా ప్రజలకు సంఘీభావం తెలుపుతూ పాటించే అంతర్జాతీయ దినోత్సవాన్ని పురస్కరించుకొని సమావేశం నిర్వహించిన నేపథ్యంలో ఐక్యరాజ్యసమితికి చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ అభినందనలు తెలిపారు. పాలస్తీనా సమస్య మధ్యప్రాచ్య ఘర్షణకు కేంద్ర బిందువుగా ఉన్నదని, అది అంతర్జాతీయ నిష్పాక్షికతను, న్యాయాన్ని, ప్రాంతీయ స్థిరత్వాన్ని ప్రభావితం చేస్తుందని ఐరాసకు పంపిన సందేశంలో ఆయన వివరించారు. ప్రస్తుత పరిస్థితులలో అంతర్జాతీయ సమాజం ఏకాభిప్రాయాన్ని కలిగి ఉండాలని, గాజాలో సమగ్రమైన, శాశ్వత కాల్పుల విరమణ కోసం క్రియాశీలక చర్యలు చేపట్టాలని సూచించారు. ఘర్షణలు తిరిగి తలెత్తకుండా చూడాలని కోరారు.

## తొమ్మిది భాషల్లో రాజ్యాంగ డిజిటల్ వెర్షన్లు విడుదల



**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 26**

75వ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా 9 భారతీయ భాషల్లో రాజ్యాంగ డిజిటల్ వెర్షన్లు విడుదల చేసిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము..తెలుగుతో సహా మలయాళం, మరాఠీ, నేపాలీ, పంజాబీ, బోడో, కాశ్మీరీ, ఒడియా, అస్సామీ భాషల్లో విడుదల

## తెలంగాణలో పెరుగుతున్న మద్యం దుకాణాలపై హైకోర్టు సీరియస్!

### ఇలాగే కొనసాగితే తెలంగాణ పేరు మార్చాల్సి వస్తుంది హైకోర్టు!

**హైదరాబాద్ నివాస్ న్యూస్**



నవంబర్ 26 తెలంగాణ హైకోర్టు తాజాగా ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. రాష్ట్రంలో మద్యం దుకాణాలు, బార్ అండ్ రెస్టారెంట్ల సంఖ్య పెరుగుతుండటంపై ఆందోళన వ్యక్తం చేసిన హైకోర్టు.. ఈసందర్భంగా కీలక వ్యాఖ్యలు చేసింది. రాష్ట్రంలో ఇదే వేగంతో మద్యం దుకాణాల సంఖ్య పెరిగితే.. త్వరలోనే తెలంగాణ రాష్ట్రానికి కొత్త పేరు పెట్టాల్సి వస్తుందని వ్యాఖ్యానించింది. అయితే రాష్ట్రంలో మద్యం వినియోగం, దుకాణాల సంఖ్య విషయంలో హైకోర్టు పాత్ర చాలా తక్కువ అని కోర్టు తెలిపింది. అసలింత కు కోర్టు ఈ వ్యాఖ్యలు ఎందుకు చేసింది అంటే.. నాగారం మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ సత్యనారా యణ కాలనీలో నివాసాల మధ్య మద్యం దుకాణాన్ని ఏర్పాటు చేశారు. దీనిపై స్థానికులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. మద్యం దుకాణాన్ని అక్కడి నుంచి తరలించాలని సూచించారు. కానీ వారి మాటలను ఎవరూ పట్టించుకోలేదు. దీంతో కాలనీ వాసులు ఈ అంశం పై హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. తాజాగా ఈ పిటిషన్‌ని విచారించిన జస్టిస్ విజయ్‌సేన్ రెడ్డి ధర్మాసనం ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. రాష్ట్రం లో ఇలా ఇష్టానుసారంగా మద్యం దుకాణాలను పెంచుకుంటూ పోతే.. త్వరలోనే తెలంగాణ రాష్ట్రానికి కొత్త పేరు పెట్టల్సి వస్తుందంటూ ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. అలానే రాష్ట్రంలో మద్యం షాపుల నియంత్రణ మీద తమకు పూర్తి అధికారాలు లేవని ఈ సందర్భంగా తెలంగాణ హైకోర్టు తెలిపింది. అయినప్పటికీ ఈ అంశంలో తాము విధానపరమైన నిర్ణయం తీసుకునే వరకు ఆదేశాలు జారీ చేయగలమని కోర్టు స్పష్టం చేసింది. ఇప్పటికే రోడ్ల పైకి మద్యం షాపులు కనిపించకుండా ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేసినా.. ప్రభుత్వం వాటిని కనీసం పట్టించుకోవడం లేదని కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇక నాగారం మున్సిపాలిటీలో జనావాసాల మధ్య మద్యం షాపు ఏర్పాటు చేయడంపై వివరణ ఇవ్వాలంటూ రాష్ట్ర మున్సిపల్, ఎక్సైజ్ అధికారులతో పాటు.. షాపు ఏర్పాటు చేసిన వారికి కూడా తెలంగాణ హైకోర్టు నోటీసులు జారీ చేసింది.

## నేటి నుంచి జోగి రమేష్ సోదరులకు 4 రోజుల కస్టడీ.

**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్**

నవంబర్ 26 నకిలీ మద్యం కేసు నిందితులు జోగి రమేష్ సోదరుల కస్టడీకి కోర్టు అనుమతి. ఇవాళ ఉదయం 10 నుంచి 29వ తేదీ మధ్యాహ్నం 3 వరకు విచారణకు అనుమతి. జోగి రమేష్, జోగి రామును 4 రోజులపాటు ఎక్సైజ్ అధికారుల కస్టడీకి అనుమతి. ప్రస్తుతం నెల్లూరు జైలులో జ్యుడీషియల్ రిమాండ్ లో ఉన్న జోగి సోదరులు.









# బంజారా జాతి కోసం నిరంతరం పోరాడుతా



**నివాస్ న్యూస్ ప్రతినిధి**

పాల్వంచ: బంజారా జాతి అభ్యున్నతి కోసం తాను నిరంతరం పోరాడుతానని ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు భుక్యా చందు నాయక్ అన్నారు. బుధవారం పాల్వంచలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ముందు పలు డిమాండ్లను ఉంచారు: రద్దయిన జీవో స్థానంలో గిరిజనుల కోసం మరొక జీవోను వెంటనే ఇంప్లిమెంట్ చేయాలి. ఐ.టి.డి.ఏ పరిధిలో ఖాళీగా ఉన్న బ్యాక్‌లాగ్ పోస్టులను వెంటనే గిరిజనులతో భర్తీ చేయాలి. తెలంగాణ సాంఘిక సంక్షేమ శాఖలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగుల వేతనాలు పెంచాలి. ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజనులకు ఆర్.ఓ.ఎఫ్.ఆర్ కింద పోడు భూములకు పట్టాదారు పాసుపుస్తకాలు అందించి,వారికి రైతుబంధు/రైతుభరోసా వంటి పథకాలు వర్తింపజేయాలి. ఈ కార్యక్రమంలో సేవలాల్ సేన జిల్లా అధ్యక్షులు భద్రు నాయక్, జగదాంబ సేన రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు తేజావత్ రాములు నాయక్ ,యువసేన జిల్లా అధ్యక్షులు భరత్, విద్యార్థి విభాగం నాయకులు రాములు నాయక్, సేవలాల్ సేన నాయకులు పరమేష్ నాయక్, సుజాత,శృతి, వెంకన్న,సభావాత్ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# నాగారం వైన్స్ వివాదంపై హైకోర్టు ఆగ్రహం

## "నీకు ఒక న్యాయం నీ పిల్లలకు ఒక న్యాయం సమాజానికి ఒక న్యాయమా?" జడ్జి వ్యాఖ్యలు

**నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర మండల్ నాగారం**

నాగారం మున్సిపాలిటీ పరిధిలో నూతనంగా ఏర్పాటైన వైన్‌షాప్‌తో పాటు పాత కనకదుర్గ వైన్స్ పై సాగుతున్న వివాదం బుధవారం హైకోర్టులో వేడెక్కింది. పరస్పరం ఒకరిపై ఒకరు కేసులు వేసుకునే దాకా వెళ్లిన ఈ వివాదంపై విచారణ సందర్భంగా హైకోర్టు న్యాయమూర్తి తీవ్రమైన ఆగ్రహం వ్యక్తం చేశారు. తాజాగా అనుమతి పొందిన నూతన వైన్‌షాప్‌పై మాజీ మున్సిపల్ చైర్మన్ చంద్రారెడ్డి కోర్టు ఆశ్రయించగా, పాత కనకదుర్గ వైన్స్ పై జీవన్ రెడ్డిలు వేరు పిటిషన్ దాఖలు చేశారు. రెండు పిటిషన్లను క్లబ్ చేసి కోర్టు విచారణ చేపట్టింది. వాదనలు విన్న అనంతరం న్యాయమూర్తి పిటిషనర్లపై తీవ్ర విమర్శలు గుప్పించారు. "నీకు ఒక న్యాయం%౫% నీ పిల్లలకు ఒక న్యాయం%౫% వారి పిల్లలకు ఒక న్యాయము%౫% సొసైటీకి మరో న్యాయమా? ఇలాంటి వ్యక్తిగత ప్రయోజనాల కోసం కోర్టులను వేదికగా ఉపయోగించుకోవద్దు" అని తేటతెల్లంగా హెచ్చరించారు. వ్యక్తిగత గొడవలు, వ్యాపార ప్రయోజనాలు, పోటీ ధోరణులు కోర్టు దృష్టిని మళ్లించవద్దని జడ్జి పలికారు.

రెండు వైన్స్ షాపులకు సంబంధించి తక్షణమే వివరణ కోరుతూ కోర్టు నోటీసులు జారీ చేసింది. సంబంధిత ప్రభుత్వ శాఖలు, మున్సిపాలిటీ, ఎక్సైజ్ అధికారులను కూడా కోర్టు పిలుపునిచ్చింది. అన్ని పక్షాలు సమగ్ర నివేదికలు సమర్పించాలని ఆదేశించింది.

వైన్స్ అనుమతులు మంజూరు ప్రక్రియలో అనైతిక ప్రయోజనాలు, అక్రమాలు ఉన్నాయా అన్న అంశంపై కూడా హైకోర్టు ప్రశ్నలు సంధించింది. తదుపరి విచారణ తేదీని కోర్టు త్వరలో ప్రకటించనున్నట్లు తెలిసింది.

నాగారం లో వైన్స్‌లపై జరుగుతున్న ఈ న్యాయపోరాటం స్థానికంగా పెద్ద చర్చనీయాంశంగా మారింది.

# గోదావరి పుష్కరాలకు ముహూర్తం ఖరారు



**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 26**

2027 జూలై 23 నుంచి ఆగస్టు 3 వరకు గోదావరి పుష్కరాల నిర్వహణ. డి ముందస్తుగానే గోదావరి పుష్కరాల కోసం నిధులు కేటాయించిన కేంద్రం. ఇప్పటికే పుష్కరాల కోసం రూ.100 కోట్లను ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం.

# జగిత్యాల జిల్లాలో తీవ్ర విషాదం



**జగిత్యాల జిల్లా నివాస్ న్యూస్ నవంబర్ 26**

వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో విద్యుత్ షాక్‌తో 11 ఏళ్ళ చిన్నారి మృతి జగిత్యాల జిల్లా కోడిమ్యాల మండల కేంద్రంలోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో గత మూడు రోజులుగా బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్న ఆలయ సిబ్బంది స్వామివారి ఊరేగింపులో నృత్యాలు, కోలాటాల అనంతరం విద్యుత్ వైర్లు తగిలి అక్కడికక్కడే మృతి చెందిన నాగరాజు – మమత దంపతుల కూతురు మధుశ్రీ(11)

# మరో అల్పపీడనం

**నివాస్ న్యూస్ ప్రతినిధి**

అమరావతి బ్యూరో : మలక్కా జలసంధి ప్రాంతాల్లో తీవ్ర వాయుగుండం కొనసాగుతోందని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. ఇది పశ్చిమ వాయువ్య దిశగా నెమ్మదిగా కదులుతూ తుపానుగా బలపడే అవకాశం ఉందని బుధవారం ఒక ప్రకటనలో పేర్కొంది. అలాగే నైరుతి బంగాళాఖాతం, దక్షిణ శ్రీలంక, హిందూ మహాసముద్రం మీదగా అల్పపీడనం కొనసాగుతోందని తెలిపింది. ఇది రాబోయే 12 గంటల్లో ఉత్తర వాయువ్య దిశగా కదులుతూ తీవ్ర అల్పపీడనంగా మారే అవకాశం ఉందని వెల్లడించింది. వీటి ప్రభావంతో ఈ నెల 29 నుంచి డిసెంబరు 2వ తేదీ వరకూ కోస్తాంధ్ర, రాయలసీమలో అక్కడక్కడా మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉందని తెలిపింది. రైతులు అప్రమత్తమై వ్యవసాయ పనుల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. తదుపరి 24 గంటల్లో వాయుగుండంగా బలపడే అవకాశం ఉన్నట్లు తెలిపింది. మత్స్యకారులు గురువారం నుంచి సముద్రంలో వేటకు వెళ్లరాదని హెచ్చరించింది. వేటకు వెళ్లిన మత్స్యకారులు వెంటనే తిరిగి రావాలని సూచించింది.

# శ్రీ చైతన్య స్కూల్ ముస్తఫా నగర్ శాఖలో ఘనంగా సోషల్ వీక్ సెలబ్రేషన్స్

శ్రీ చైతన్య స్కూల్ ముస్తఫా నగర్ శాఖలో ఘనంగా సోషల్ వీక్ సెలబ్రేషన్స్ ప్రారంభం అయ్యాయి. తొలి రోజు జరిగిన ఫెస్టివల్ ఆఫ్ ఇండియా కార్యక్రమం జరిగింది. చిన్నారులు విభిన్న రాష్ట్రాల సాంప్రదాయ వేషధారణలో అలరించారు . ఈ సందర్భంగా స్కూల్ డైరెక్టర్ శ్రీధర్ ,శ్రీవిద్య గారు మాట్లాడుతూ సోషల్ వీక్ వంటి కార్యక్రమాలు చిన్నారుల్లో భారత సంస్కృతి ,ఐక్యత ,సంప్రదాయాలపై అవగాహన పెంపొందించడం లో కీలకం అని పేర్కొన్నారు. చిన్నారులు పాల్గొనడం ,ప్రతిభపై వారు ప్రశంసలు కురిపించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ గారు మాట్లాడుతూ ఈ వేడుక జరుపుకోవడం వలన చిన్నారుల్లో ఉత్సాహాన్ని పెంపొందించవచ్చు. మన భారత రాజ్యాంగాన్ని రచించిన డా.బి ఆర్ అంబేద్కర్ గురించి చిన్నారులకు అర్థం అయ్యేలా తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య,AGM చేతన్, ప్రిన్సిపల్ శ్రీదేవి, ప్రైమరీ కో ఆర్డినేటర్ పార్వతీ, ప్రైమరీ ఇంచార్జ్ వినీత, ప్రీ ప్రైమరీ ఇంచార్జ్ తన్వీర్, హై స్కూల్ డీన్ ప్రవీణ్ ఉపాధ్యాయ బృందం మరియు చిన్నారులు పాల్గొన్నారు.

KMM-3 LOTUS BRANCH ,SOCIAL WEEK



# శ్రీ చైతన్య పాఠశాలలో నాసా కాంటెస్ట్ ప్రోగ్రాం కిట్స్ పంపిణీ.



**నివాస్ న్యూస్ ప్రతినిధి**

స్థానిక శ్రీ చైతన్య పాఠశాల లోటస్ బ్రాంచ్ నందు నాసా ప్రోగ్రాం ఎంతో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ కిరణ్ గారు మాట్లాడుతూ భవిష్యత్తులో విజ్ఞాన శాస్త్రం సాంకేతిక రంగాలలో నైపుణ్యం పెంపొందించుకోవడం ద్వారా విద్యార్థులందరూ ఉన్నత స్థాయికి చేరుకోవాలని విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ కిట్స్ పంపిణీ అనేది శాస్త్రీయ ఆలోచన, ప్రయోగాత్మక నేర్పు, అంతరిక్ష శాస్త్రం పై ఆసక్తిని పెంపొందించేలా ఉత్తేజాన్ని విద్యార్థుల్లో కలిగిస్తాయని ఆయన కొనియాడారు. ఈ ప్రోగ్రాం లో చైర్మన్ మల్లంపాటి శ్రీధర్ గారు, డైరెక్టర్ శ్రీవిద్య గారు, ఏ.జి.ఎం చేతన్ గారు, పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీదేవి గారు, ఎకడమిక్ కోఆర్డినేటర్ కృష్ణారావు గారు, పాఠశాల డీన్ ప్రవీణ్ గారు, నాసా ఇన్చార్జ్ జయబాబు గారు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

# రాష్ట్రం లో ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ఏర్పాటు..

## రాష్ట్ర గౌరవ అధ్యక్షులుగా లావుడియా రాము నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా తేజావత్ రవి నాయక్, అధ్యక్షులుగా బాధావత్ బాలాజీ నాయక్, ప్రధాన కార్యదర్శిగా తేజావత్ భీముడు నాయక్, కోశాధికారి గా గుగులోత్ హుస్సేన్ నాయక్,.

హైదరాబాద్ నవంబర్ 26 న్యూస్

తెలంగాణ రాష్ట్రం లో ట్రైబల్ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కొరకు ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ ఆవిర్భావించింది. మంగళవారం సాయంత్రం హైదరాబాద్ నగరంలోని ఖైరతాబాద్ లో గల గిరిజన విద్యుత్ భవన్ లో (టీడబ్ల్యూజేయు) ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర కమిటీ ని జర్నలిస్టులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం నేషనల్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి అమర్ సింగ్ తిలావత్ మాట్లాడుతూ.. ట్రైబల్ జర్నలిస్టులకు ఎల్లప్పుడు తమ అండదండలు ఉంటాయని, గిరిజనుల సమస్యల పట్ల అందరూ పరిచయం చూడండి పత్రికల్లో చానల్లో పనిచేస్తున్నటువంటి ట్రైబల్ జర్నలిస్టులు ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారిదే ఉంటూ సంవత్సర పరిష్కారానికి కృషి చేయాలిసంవత్సర పరిష్కారానికి కృషి చేయాల న్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గిరిజనల జర్నలిస్టులకు.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అక్రిడేషన్ కార్డులు, హెల్త్ కార్డులు





అందజేయాలన్నారు. అదేవిధంగా ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం తెలంగాణ అధ్యక్షులు మోహన్ సింగ్ రాథోడ్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్క జర్నలిస్టు నిజాన్ని నిర్బంధ రాయగలిగినప్పుడే ఈ సమాజంలో మీకంటూ ఒక ప్రతిష్ట, ఒక బ్రాండ్ అనేది ఏర్పడుతుందని , నిజాన్ని నిర్భయంగా రాయాలని, ఇప్పుడున్న డిజిటల్ మీడియాలో ప్రతి ఒక్కరు రాణించాలన్నారు. అలాగే భవిష్యత్తులో ట్రైబల్ లో ఉన్న అన్ని తెగలకు సంబంధించిన మిత్రులను కలుపుకొని ముందుకెళ్లాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రాజకీయాల మీద మన గిరిజన ప్రజా సమస్యలపై మీ పోరాటం ఉండాలన్నారు. ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం సిద్దిపేట్ జిల్లా అధ్యక్షులు ధరావత్ తిరుపతి నాయక్ మాట్లాడుతూ... టిడబ్ల్యూజేయు కి నా సంపూర్ణ మద్దతు ఉంటుందని, టిడబ్ల్యూజేయు యూనియన్ లో సభ్యత్వం తీసుకున్న ప్రతి సభ్యునికి నా వంతుగా ప్రతి ఒక్కరికి ఇన్సూరెన్స్ చేస్తానని హామీ ఇచ్చారు. భవిష్యత్తులో మీ యూనియన్ కి ఏ సహాయ సహకారాలు కావాలన్నా అన్ని విధాలుగా ఆదుకుంటానన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాల నుండి ట్రైబల్ జర్నలిస్టులు పాల్గొని టిడబ్ల్యూజేయు రాష్ట్ర కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు . నూతన రాష్ట్ర కమిటీని.. ప్రమాణస్వీకారం చేయించారు.రాష్ట్ర గౌరవ అధ్యక్షులుగా లావుడియా రాము నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా తేజావత్ రవి నాయక్, రాష్ట్ర అధ్యక్షులు గా బాదావత్ బాలా జి నాయక్, ప్రధాన కార్యదర్శి తేజావత్ భీముడు నాయక్, రాష్ట్ర కోశాధికారి గా గుగులోతు హుస్సేన్ నాయక్, ఉప కోశాధికారి గా మంగీలాల్ నాయక్ , సెక్రటరీగా సువర్ణ పాక రమేష్, రాష్ట్ర మహిళా కన్వీనర్ గా కళ్యాణి నాయక్, రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కిషన్ నాయక్, పాలకుర్తి పాపన్న, మోహన్ నాయక్ ఎస్ టి వి, ఆర్గనైజింగ్ సెక్రటరీ గా పాండు నాయక్, జాయింట్ సెక్రటరీగా ధరావత్ శ్రీనివాస్ నాయక్, లావుడియా రాజు నాయక్, ఇస్లావత్ నరేష్ నాయక్, రామన్న నాయక్, ధరావత్ సురేష్, తేజావత్ ప్రమోద్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా.... లావుడియా రమేష్, నునావత్ రవీందర్, బానోత్ రవి, కోటి నాయక్ , సైదులు, సుమన్ సాయి నాయక్ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాల నుండి ట్రైబల్ జర్నలిస్టులు పాల్గొన్నారు.

# ప్రియదర్శిని జూరాల భూ నిర్వాసితుల తో ముఖాముఖి

రాష్ట్ర మంత్రులు వాకిటి శ్రీహరి ఉత్తమ్ కుమార్ రెడ్డి



నివాస్ న్యూస్ ప్రతినిధి. నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం.

ప్రియదర్శిని జూరాల, సంగం బండ, భూత్పూర్ రిజర్వాయర్ల భూ నిర్వాసితులతో తెలంగాణ రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, రాష్ట్ర క్రీడ పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి లు ముఖాముఖి అయ్యారు. ఈరోజు మక్తల్ మండలంలోని అనుగొండ గ్రామంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ భూమి నిర్వాసితులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం ఇచ్చి ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకుంటుందని తెలియజేశారు. రైతులు తాము పడుతున్న ఇబ్బందులను మంత్రి వాకిటి శ్రీహరి దృష్టికి తీసుకురాగా ఈ విషయాలను ఉత్తమ్ కుమార్ రెడ్డితో చర్చించారు. రైతులు అధైర్య పడవద్దని కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ రైతుల పక్షాన ఉంటుందని వారికి భరోసానిచ్చారు. హైదరాబాద్ నుంచి హెలికాప్టర్ లో వచ్చిన మంత్రులు సంగం బండ, భూత్పూర్ రిజర్వాయర్లను అలాగే జూరాల బ్యాక్ వాటర్ ని ఏరియల్ వ్యూ ద్వారా పరిశీలించారు.

# తపస్ మక్తల్ మండల నూతన కమిటీ ఎన్నిక.



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం. అధ్యక్షుడు బొమ్మపాడు రవీందర్ ప్రధాన కార్యదర్శి రాకేష్ కుమార్ లు ఏకగ్రీవం మక్తల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల లో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం మక్తల్ మండల కార్యవర్గ సమావేశం నిర్వహించడం జరిగింది. ఇట్టి సమావేశంలో కొత్త కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. తపస్ మండల అధ్యక్షులుగా బొమ్మపాడు రవీందర్, ప్రధాన కార్యదర్శిగా రాకేష్ కుమార్,గౌరవ అధ్యక్షులుగా నరసింహులు ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని ఎన్నికల అధికారి భీమ్ రెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా ఎన్నికైన అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ.. తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం తో పాటు, విద్యార్థుల విద్యా ప్రగతి కోసం అహర్నిశలు పనిచేస్తామని తెలియజేశారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు షేర్ క్రిష్ణ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహ, ఎన్నికల పరిశీలకులు నాగార్జున, నర్సిరెడ్డి, వెంకట్ రాములు,సంఘ సభ్యులు పాల్గొనడం జరిగింది.

# తెలంగాణ జిల్లాలో పీవీ నరసింహారావు పేరుమీద జిల్లా పెట్టాలని పీవీ అభిమాని కోట గోపాల్ రెడ్డి ప్రభుత్వాన్నికి డిమాండ్...



కరీంనగర్ జిల్లా నివాస్ న్యూస్ ప్రతినిధి:-

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఎన్టీఆర్ జిల్లా పేరు పెట్టినారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ జిల్లా కూడా పెట్టినారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో కరీంనగర్ జిల్లా నుంచి మన మేధావి ప్రధాని స్వర్గీయ పీవీ నరసింహారావు పేరిట జిల్లా పెట్టాలని ఆలోచనని ప్రభుత్వానికి కోరిన జిల్లా నాయకులు. సామాజిక ఉద్యమకారుడు. పివి అభిమాని. కోట గోపాల్ రెడ్డి . తెలంగాణలో పీవీ నరసింహారావు పేరుమీద జిల్లా కావాలని కోరుచున్నారు...

# అక్రమఇసుక టిప్పర్ ను. అడ్డుకున్న మాజీ ఎమ్మెల్యే. చిట్టెం రామ్మోహన్ రెడ్డి.



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మొత్తాన్ని నియోజకవర్గ మాగనూరు మండలం. మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి ఓ శుభకార్యం నిమిత్తమై మాగనూరు మండలం తాళంకిరి గ్రామానికి వెళ్లి తిరిగి వస్తుండగా మాగనూరు పెద్దవాగులో ఇసుక తోడుకొని వెళ్తున్న ఒక టిప్పర్ కనిపించింది. దీంతో టిప్పర్ను ఆపి అనుమతి పత్రాలు అడగగా డ్రైవర్ సరైన సమాధానం చెప్పలేదు. వెంటనే స్థానిక అధికారులకు,పోలీసులకు ఫోన్ చేయగా వారి నుండి కూడా సరైన సమాధానం రాకపోవడంతో కలెక్టర్ కార్యాలయానికి ఫోన్ చేశారు. వారు మాట్లాడుతూ పెద్దవాగు నుండి ఎటువంటి ఇసుక అనుమతులు ఇవ్వలేదని చెప్పారు. ఈ విషయంపై మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ అధికార పార్టీ అండదండలతో నాయకులు పట్టపగలే అక్రమ ఇసుక రవాణా జరుపుతున్న ఎమ్మార్వోకు గాని ఆర్ఐ కి గాని పోలీసులకు గాని తెలియకపోవడం ఆశ్చర్యమని పైగా వారే దగ్గరుండి టిప్పర్లను రవాణా చేయించడం మరింత ఆశ్చర్యానికి గురిచేసిందని విమర్శించారు. రానున్న రోజుల్లో పెద్దవాగు వట్టిపోయి సమీప పొలాలన్నీ ఎండిపోయి రైతుల ఆత్మహత్యలకు దారి తీసినా చూస్తూ ఊరుకోవాలని, అధికారమత్తులో నాయకులు ఇంకెన్నో ప్రకృతి విధ్వంసాలకు పాల్పడుతున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ప్రభుత్వ డిగ్రీ అటానమస్ కళాశాల లో భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి




నివాస్ న్యూస్ ప్రతినిధి పాల్వంచ:26-11- 2025 న పాల్వంచ లోని ప్రభుత్వ డిగ్రీ అటానమస్ కళాశాలలో భారత రాజ్యాంగ దినోత్సవం (సంవిధాన దినోత్సవం) వేడుకలు ఘనంగా నిర్వహించారు. జాతీయ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పి.పద్మ మరియు రాజకీయ శాస్త్ర విభాగం అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం భద్రాద్రి కొత్తగూడెం సర్కిల్ తో కలిసి ఒక కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ,1949 నవంబర్ 26న భారత రాజ్యాంగం ఆమోదించబడిన విషయాన్ని,అలాగే దాని అమలు 1950 జనవరి 26న ప్రారంభమైనదని విద్యార్థులకు వివరించారు. రాజ్యాంగ ప్రధాన శిల్పి డా. బి. ఆర్. అంబేద్కర్ సేవలను స్మరించుకుంటూ ప్రజాస్వామ్య పరిరక్షణలో రాజ్యాంగం మన దేశానికి ఇచ్చిన విలువలను ప్రతిపాదించారు. ఈ సందర్భంగా హెచ్ ఓ డి డాక్టర్ వేముల కామేశ్వరరావు మాట్లాడుతూ రాజ్యాంగం లోని ప్రాముఖ్యమైన అంశాలు,పౌర హక్కులు,బాధ్యతలు మరియు రాజ్యాంగ విలువల ప్రాముఖ్యత పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులు రాజ్యాంగ ప్రాథమిక హక్కులు,విధులు గురించి పఠనం నిర్వహించారు. లెక్చరర్ ఎల్.తేజశ్విని మన భారత రాజ్యాంగం యొక్క ప్రాముఖ్యత గురించి చెప్పారు. పి.శ్యామ్ (ఉమ్మడి కార్యదర్శి, వినియోగదారుల హక్కులు దక్షిణ భారతదేశం)ఎం.విజయ్(అంతర్జాతీయ మానవ హక్కులు, బారన్ అసోసియేషన్ భద్రాద్రి కొత్తగూడెం జోన్)బి.శ్రీనివాస్ (సాంఘిక సంక్షేమ ఎన్జీఓ అధిపతి)బి.సంపత్ (మానవ హక్కుల సంఘం-కొత్తగూడెం)సింధు తపస్వి (అంతర్జాతీయ తైక్వాండో ఛాంపియన్) డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఫోటోకి పూలమాల వేశారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు సమన్వయం చేసిన కళాశాల అధ్యాపక బృందం మరియు విద్యార్థులను ప్రిన్సిపాల్ అభినందించారు. తరువాత ప్రతినిధులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ట్రైబల్ వెల్ఫేర్ ఉపాధ్యాయ పలు సమస్యలపై టి ఎస్ యు టి ఎఫ్ భద్రాది జిల్లా కమిటి ప్రాతినిధ్యం



నివాస్ న్యూస్ భద్రాచలం

ఐటీడీఏ భద్రాచలం పరిధిలోని ఉపాధ్యాయ సమస్యలపై డిప్యూటీ డైరెక్టర్ ట్రైబల్ వెల్ఫేర్ ఐటీడీఏ భద్రాచలం కార్యాలయ సూపర్డెంట్ కు తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ తరఫున ప్రాతినిధ్యం చేయడం జరిగింది. తమ పరిధిలోని ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బి.రాజు,జిల్లా అధ్యక్షులు బి.మురళీమోహన్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. వెంకటేశ్వర్లు,ట్రైబల్ వెల్ఫేర్ సబ్ కమిటీ కన్వీనర్ టి బాలు, జిల్లా కార్యదర్శి ఎస్ విజయ్ కుమార్,సంగం శ్రీనివాసరావు, ఏ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీగా లావుడియా రాజు నాయక్ నియామకం.







హైదరాబాద్ నవంబర్ 26 న్యూస్ ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ (టిడబ్ల్యూజేయు) రాష్ట్ర కమిటీ సమావేశం మంగళవారం హైదరాబాదులోని గిరిజన విద్యుత్ భవన్ లో కోర్ కమిటీ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ గా లావుడియా రాజు నాయక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా లావుడియా రాజు నాయక్ మాట్లాడుతూ నాపై ఎంతో నమ్మకంతో రాష్ట్ర జాయింట్ సెక్రెటరీగా నన్ను నియమించినందుకు గాను రాష్ట్ర యూనియన్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో ఉన్నటువంటి జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తానని, జర్నలిస్టుల సమస్యలను ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్లి ఏ సమస్య అయినా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతామని రాష్ట్ర కమిటీ ద్వారా అందరి సహకారంతో ప్రభుత్వం పై జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నా వంతు సహకారం అందిస్తానని తెలిపారు.

# భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, డిఆర్ఓ హరిప్రియలు వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బందితో భారతరాజ్యాంగ ప్రవేశిక ప్రతిజ్ఞ చేయించారు....





నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నవంబర్ 26. భారత రాజ్యాంగ దినోత్సవ ప్రతిజ్ఞ భారత ప్రజలమైన మేము, భారతదేశాన్ని సర్వసత్తాక సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంగా నిర్మించుకోవడానికి, పౌరులందరికీ: సాంఘిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్నిబీ ఆలోచన, భావప్రకటన, విశ్వాసం, ధర్మం, ఆరాధనల స్వాతంత్ర్యాన్ని , స్థితిగతుల్లోనూ, అవకాశాల్లోనూ, , సమానత్వాన్ని చేకూర్చడానికిబీ, అందరిలో వ్యక్తిత్వ గౌరవాన్ని, జాతీయ సమైక్యతను సంరక్షిస్తూ సౌభ్రాతృత్వాన్ని పెంపొందించడానికిబీ మన ఈ రాజ్యాంగ పరిషత్ లో 1949, నవంబర్ 26 వ తేదీన రాజ్యాంగ పరిషత్ లో తీర్మానం చేసుకొని శాసనం గా రూపొందించుకున్న ఈ రాజ్యాంగాన్ని మాకు మేము సమర్పించుకుంటున్నాము. అని అధికారులతో ప్రతిజ్ఞ చేయించారు....

# టి అర్చన వెయిట్ లిఫ్టింగ్ జాతీయ క్రీడాకారిని రాయకోట్ గ్రామం నర్వ మండలం.



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా నర్వ మండలం రాయికోడు గ్రామానికి చెందిన కీర్తిశేషులు టి. వెంకటయ్య భార్య టి. అంజమ్మ అతి పేద కుటుంబానికి చెంది ,కూలి పని చేస్తూ జీవనము సాగిస్తుంది తన రెండవ కూతురు టి. అర్చన 2018లో మక్తల్ విశ్రాంత పిఈటి బి.గోపాలం దగ్గర వేసవి క్రీడా శిక్షణ శిబిరంలో క్రీడా పాఠశాలకు సంబంధించిన తొమ్మిది క్రీడాంశాలో మెరుగైన శిక్షణ పొంది, 2018లో హకీంపేట క్రీడా పాఠశాలకు ఎంపికై, నాలుగో తరగతిలో ప్రవేశం పొంది, అక్కడ వెయిట్ లిఫ్టింగ్ కోచ్ సంపత్ కుమార్ దగ్గర శిక్షణ పొంది, 2022 సంవత్సరము నుండి 2024 వరకు,రాష్ట్రస్థాయి వెయిట్ లిఫ్టింగ్ క్రీడలలో 48 కె.జి, ,53 కె.జి ,58 కె.జి.ల లో క్రీడా ప్రతిభను చాటుతూ ప్రశంసా పత్రాలు పొందినది. ప్రస్తుతము హకీంపేట క్రీడా పాఠశాలలో పదవ తరగతి చదువుతూ ఈనెల రెండున మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో జరిగిన రాష్ట్రస్థాయి జూనియర్ వెయిట్ లిఫ్టింగ్ క్రీడలలో 63 కేజీలు ఎత్తి గోల్డ్ మెడల్ పొంది, జాతీయస్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీలకు ఎంపికై, ఈనెల 26 నుండి 30 వరకు అరుణాచల్ ప్రదేశ్ ఇటానగర్ లో జరుగు జాతీయ స్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీలకు తరళి వెళ్లినట్లు విశ్రాంత పీఈటి బి.గోపాలం తెలిపారు. టి. అర్చన అక్క టీ. అనూష జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బి.గోపాలం దగ్గర సైక్లింగ్ లోశిక్షణ పొంది,గత సంవత్సరము రంగారెడ్డి జిల్లా కోహెడ్ లో జరిగిన పది కిలోమీటర్ల మౌంటెన్ సైకిలింగ్ పోటీలలో గోల్డ్ మెడల్ సాధించినది. అలాగే గత మార్చి లో నల్లగొండలో జరిగిన సౌత్ జోన్ సీనియర్ షూటింగ్ బాల్ మహిళా క్రీడలలో వెండి పథకం సాధించినది .అనూష ప్రస్తుతము పిల్లలమర్రి సోషల్ వెల్ఫేర్ మహిళా డిగ్రీ కళాశాలలో బీఎస్సీ ఫైనల్ ఇయర్ చదువుతున్నది. తల్లి టీ. అంజమ్మ కూలి పని చేస్తూ పిల్లలను చదివిస్తున్నది. టీ. అంజమ్మ మాట్లాడుతూ తన కూతుర్లు క్రీడారంగంలో రాణిస్తూ బంగారు పతకాలు సాధిస్తున్నందుకు సంతోషాన్ని వ్యక్తపరుస్తూ, తమ కూతుర్లు స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు సంపాదించాలని తన ఆశయమని , ప్రభుత్వం సహకారం అందించి, ప్రోత్సహించాలని ఆమె తెలిపారు. టీ అంజమ్మ కూతుర్లు క్రీడారంగంలో రాణిస్తున్నందుకు గ్రామ ప్రజలు అభినందించారు.

# విద్యార్థులు విజ్ఞానశాస్త్రంపై ఆసక్తి పెంచుకోవాలి : ఐటిడిఎ ఏసిఎంఓ రమేష్

విజ్ఞాన శాస్త్ర ప్రాజెక్టులు, నమూనాలను ప్రదర్శించిన ఆశ్రమ పాఠశాలల విద్యార్థులు

నివాస్ న్యూస్ కొత్తగూడెం



భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని సెయింట్ మేరీ పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల విద్యాశాఖ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జిల్లాస్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన (సైన్స్ ఫెయిర్) ఎగ్జిబిషన్ సెంటర్ను ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆదేశాల మేరకు బుధవారం నాడు సందర్శించడం జరిగిందని భద్రాచలం ఐటిడిఎ పిఎంఆర్సి, ఏసిఎంఓ రమేష్ అన్నారు. ఈ సందర్భంగా ఏ సి ఎం ఓ జిల్లాలోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలల విద్యార్థులు రూపొందించిన వివిధ రకాల విజ్ఞాన శాస్త్ర ప్రాజెక్టులు, నమూనాలు, నివేదికలను దగ్గర నుండి నిశితంగా పరిశీలించడం జరిగిందని, విద్యార్థుల వినూత్న ఆలోచనలు,శాస్త్రీయ అవగాహన, సృజనాత్మకతను అభినందిస్తూ ఈ తరహా ప్రాజెక్టులు భవిష్యత్తు శాస్త్రవేత్తలకు పునాది అవుతాయని పేర్కొన్నారు. విద్యార్థులు విజ్ఞానశాస్త్రంపై ఆసక్తి పెంచుకోవాలని, శాస్త్రీయ దృక్పథంతో సమస్యలను పరిష్కరించే సామర్థ్యాన్ని పెంపొందించుకోవాలని విద్యార్థినీ విద్యార్థులకు సూచించడం జరిగిందని అన్నారు. గిరిజన సంక్షేమ శాఖ ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను మరింత బలోపేతం చేయడంలో ఉపాధ్యాయులు, కీలకపాత్ర పోషిస్తున్నందుకు వారిని అభినందించడం జరిగిందని ఆయన తెలిపారు.




# జమాతే ఇస్లామి హింద్ దేశవ్యాప్త ఉద్యమం..

## ఆదర్శ పొరుగు,ఆదర్శ సమాజం లక్ష్యంగా పది రోజుల కార్యక్రమం



**నివాస్ న్యూస్ లక్ష్మీదేవి పల్లి**

దేశ వ్యాప్తంగా జమాతే ఇస్లామి హింద్ పది రోజుల ఉద్యమం మన చుట్టూ ఉన్న ఇరుగు పొరుగు వారితో మంచితనంతో వ్యవహరించాలని,అదే నిజమయిన దైవ భక్తి అని చాటి చెబుతూ,సాటి మానవులతో సద్భావన తో మెలిగేలా చేయడమే ఉద్యమం లక్ష్యం అని నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా జమాతే హింద్ కొత్తగూడెం యూనిట్ ఆధ్వర్యంలో లక్ష్మీదేవి పల్లి లో నిర్వహించారు. మొహమ్మద్ ఉమర్ ఎస్జాని, ఫారూఖ్ పట్టణ అధ్యక్షులు షేక్ అబ్దుల్ బాసిత్, షేక్ షహనాజ్ జిల్లా అధ్యక్షులు జమాతే ఇస్లామిక్, పట్టణ అధ్యక్షురాలు ముంతాజ్ బేగం,తాటి పద్మ,మాజీ ఎంపీటీసీ పూనేం.శ్రీనివాస్, మహమ్మద్ అబిద్ హుస్సేన్, ముఖ్య అతిథిలుగా హాజిరయ్యారు. మానవులందరి సృష్టి కర్త ఒక్కడే అని, మానవులంతా ఆయన దాసులని, వారికి ఎలాంటి కష్టం నష్టం వాటిల్లకుండా చూడాలి అని ఖురాన్ బోధనలను సర్వ వ్యాప్తి చేస్తూ, సమాజం లో మానవుల మధ్య సత్ సంబంధాలు కలిగి ఉండేలా ప్రేరేపించడం,కులమతాలకు అతీతంగా ఒకరి పండుగలు పర్వదినాలను మరోకరు గౌర వించుకుంటూ,పరస్పరం సహాయ సహకారాలు అందించేలా కృషి చేయడం ఈ ఉద్యమం యొక్క ప్రధాన ఉద్దేశం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తాటి పద్మ,మాజీ ఎంపీటీసీ పూనేం .శ్రీనివాస్, మహమ్మద్ అబిద్ హుస్సేన్, రాజీ సలావుద్దీన్ సాద్, అబ్దుల్ రహీం,అబ్దుల్ మన్జర్ అలీ బకస్ సాదత్,బక్ష్, రియాజ్,హాఫీజ్ అన్వర్,ఘాజీ సలావుద్దీన్,అజీజ్ మన్జర్ జిల్లా అధ్యక్షురాలు సఫూరా, సుమయ్య,బాలు

# టాటా సేవలు మరవలేమని అన్నారు అడిషనల్ కలెక్టర్ దార వేణుగోపాల్

## "ఓ మహిళా మేలుకో" ఇన్సూరెన్స్ అవగాహన నాటికను ప్రదర్శించిన సీనియర్ బిజినెస్ అసోసియేట్ కమల రాణి కొచ్చెర్ల,లీడర్ ప్రసాద్,మేనేజర్ సతీష్ జక్కుల



**నివాస్ న్యూస్ కొత్తగూడెం**

టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ భద్రాచలం బ్రాంచ్ వార్షికోత్సవం విద్యానగర్ కాలనీలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అడిషనల్ కలెక్టర్ శ్రీ దార వేణుగోపాల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "టాటా అంటేనే నమ్మకం. నేను కూడా వ్యక్తిగతంగా టాటా ఇన్సూరెన్స్ పాలసీ తీసుకున్నాను.ప్రతి కుటుంబం ఆర్థిక భద్రత కోసం భీమా అనేది అత్యవసరం" అని పేర్కొన్నారు. బ్రాంచ్ ఏడిఓఏ రాము సుర మాట్లాడుతూ..బ్రాంచ్ పురోగతికి ప్రతి ఒక్కరి కృషి కీలకమని,టాటా ఏఐఏ సేవలు ప్రజలకు ఆర్థికంగా ఎదగడానికి దోహదం చేస్తుందని తెలిపారు. బ్రాంచ్ మేనేజర్ సతీష్ జక్కుల మాట్లాడుతూ..గత ఒక సంవత్సరంలో బ్రాంచ్ విస్తృతంగా పాలసీలు జారీ చేసి అనేక కుటుంబాలకు భద్రతను అందించమన్నారు. సేవా కార్యక్రమాల్లోనూ బ్రాంచ్ ముందంజలో ఉందని తెలియజేశారు. కార్యక్రమంలో "ఓ మహిళా మేలుకో" అనే ఇన్సూరెన్స్ అవగాహన నాటికను సీనియర్ బిజినెస్ అసోసియేట్ కమల రాణి కొచ్చెర్ల, లీడర్ ప్రసాద్,మేనేజర్ సతీష్ జక్కుల అద్భుతంగా ప్రదర్శించారు. ఇన్సూరెన్స్ ప్రాముఖ్యతను ప్రేక్షకులకు సమర్థంగా వివరించారు. ఉత్తమ ప్రదర్శన కనబరిచిన వారికి కలెక్టర్ వేణుగోపాల్ శాలువాలు,మెమెంటోలు అందజేశారు.లీడర్స్ మరియు అడ్వైజర్స్ అందరికీ రతన్ టాటా గారి బ్యాడ్జులు, కీచైన్లు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో బామ్ వెంకటేశ్ రాహుల్,మానస,సామ్రాజ్యం, జ్యోత్స్న,గాయత్రి,రాకేష్, దేవరాజ్,చందు,మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీనిధి నృత్య కళాక్షేత్ర గురువుగారు శ్రీ పసుపులేటి సరిత శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఇనిస్ట్యూట్ కి చెందిన 18 మంది చిన్నారులు శ్రీరామ పట్టాభిషేక ఘట్టాన్ని ప్రదర్శించారు....





**వరంగల్ జిల్లా నవంబర్ 26, నివాస్ న్యూస్ ప్రతినిధి:-**

శ్రీ తిరుపతి తిరుచానూర్ పద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా టీటీడీ దేవస్థానం వారి పిలుపుమేరకు మన వరంగల్ శ్రీనిధి నృత్య కళాక్షేత్ర గురువుగారు శ్రీ పసుపులేటి సరిత శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఇనిస్ట్యూట్ కి చెందిన 18 మంది చిన్నారులు తేదీ 20/11/2025 రోజున శ్రీరామ పట్టాభిషేక ఘట్టాన్ని ప్రదర్శించారు.

# ఢిల్లీ 1949లో ఇదే రోజున రాజ్యాంగాన్ని ఆమోదించుకున్నాం.



**హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 26**

రాజ్యాంగ రచనలో ఎందరో మేధావులు భాగమయ్యారు. రాజ్యాంగంలోని ప్రతి పేజీలో వారి దూరదృష్టి కనిపిస్తుంది. ఆనాడు మేధావులు వేసిన బాట వల్లే నేడు వికసిత్ భారత్ సాకారం.. ఇవాళ భారత్ నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగింది. త్వరలోనే భారత్ ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతుంది.. భారత ప్రజాస్వామ్య వ్యవస్థ పటిష్టంగా ఉంది. జమ్ముకశ్మీర్, బిహార్ ఎన్నికల్లో పోలింగ్ శాతం పెరగటం హర్షణీయం.. చట్టసభల్లో మహిళల ప్రాతినిధ్యం పెరగటం శుభసూచకం. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రాజ్యాంగం ఎన్నో రక్షణలు కల్పించింది.. కులమతాలకు అతీతంగా అన్ని వర్గాలకు హక్కులు కల్పించింది. కాలాగుణంగా ఎన్నో మార్పులు చేసుకుంటున్నాం. న్యాయ, ఆర్థిక వ్యవస్థలో ఎన్నో సంస్కరణలు చేపట్టాం ఉపరాష్ట్రపతి సి.పి.రాధాకృష్ణన్

# శాసనసభ ప్రాంగణంలో విద్యార్థుల మాక్ అసెంబ్లీ.



**అమరావతి నివాస్ న్యూస్ నవంబర్ 26**

మాక్ అసెంబ్లీలో సీఎంగా మన్యం జిల్లాకు చెందిన ఎం.లీలాగౌతమ్.. మాక్ అసెంబ్లీలో ప్రతిపక్ష నేతగా మన్యం జిల్లాకు చెందిన సౌమ్య. మాక్ అసెంబ్లీలో డిప్యూటీ సీఎంగా విశాఖ జిల్లాకు చెందిన కోడి యోగి.. మాక్ అసెంబ్లీలో స్పీకర్‌గా కాకినాడు జిల్లాకు చెందిన స్వాతి. మాక్ అసెంబ్లీలో విద్యాశాఖ మంత్రిగా తిరుపతి జిల్లాకు చెందిన చిన్మయి. మాక్ అసెంబ్లీలో పలు బిల్లులు ప్రవేశపెట్టి వాటిపై స్వల్పకాలిక చర్చ. సామాజిక మాధ్యమాల నియంత్రణపై.. విద్యార్థి పర్యావరణ పరిరక్షణ బిల్లులపై స్వల్పకాలిక చర్చ.

# ఢిల్లీ కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు.




**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ నవంబర్ 26**

రూ.7,280 కోట్లతో రేర్ ఎర్త్ ప్రాజెక్టుకు కేంద్ర కేబినెట్ ఆమోదం. రూ.9,858 కోట్లతో పుణె మెట్రో పొడిగింపునకు అనుమతి.రూ.1,324 కోట్లతో బదల్‌పూర్–కర్జత్ రైల్వేలైన్‌కు అనుమతి. రూ.1,457 కోట్లతో ద్వారక–కనాలస్ రైల్వేలైన్ డబ్లింగ్‌కు ఆమోదం.

# పర్యావరణ పరిరక్షణపై ప్రకృతి హరిత దీక్షకురాలు నైనిక రజువా వినూత్న ప్రదర్శన

## నేడు మొక్కలు నాటకపోతే.. రేపు మొక్కనే వీపున మోసే పరిస్థితి వస్తుంది.. అభినందించిన భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు

**నివాస్ న్యూస్ కొత్తగూడెం**

జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన 2025 – 26లో భాగంగా కొత్తగూడెం పట్టయంలోని సెయింట్ మేరీస్ పాఠశాలలో వివిధ పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన ప్రాజెక్టులు ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా హరిత శక్తి, పునరుత్పాదక శక్తి విభాగంలో ప్రకృతి హరిత దీక్షకురాలు, సెయింట్ మేరీస్ పాఠశాలలో 6వ తరగతి చదువుతున్న విద్యార్థిని నైనిక రజువా రూపొందించిన ప్రత్యేక ప్రదర్శన అందరి దృష్టిని ఆకర్షించింది. "భవిష్యత్తులో ఆక్సిజన్ కోసం మనుషులు మొక్కను వీపున మోసే రోజులు రావొచ్చు.. అందుకే నేడు ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటాలి" అనే సందేశాన్ని నైనిక రజువా వినూత్నంగా ప్రదర్శించింది.మొక్కను ఆక్సిజన్ సిలిండర్‌లా వీపున కట్టుకొని,ఆక్సీజన్ మాస్క్ ద్వారా మొక్క నుంచి వచ్చే ఆక్సీజన్ వాయువును పీలుస్తూ...పాఠశాలలో తిరుగుతూ ప్రజల్లో పర్యావరణంపై అవగాహన సందేశాన్ని ప్రతి ఒక్కరికి బలంగా చేరవేసింది. ప్రతి ఒక్కరిని పర్యావరణ పరిరక్షణ, మొక్కల పెంపకంపై ఆకట్టుకునే విధంగా సరికొత్త ఆలోచనతో నైనిక రజువా చేసిన ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థులు,ఉపాధ్యాయులు, సందర్శకులు ప్రత్యేకంగా ఫోటోలు దిగారు.చిన్న వయసులోనే ఇలాంటి సమాజ శ్రేయస్సుకోరే ఆలోచనతో ముందుకు రావడం అభినందనీయమని అందరూ ప్రశంసలు కురిపించారు.

భవిష్యత్ తరాలకు దిక్సూచి: తెల్లం వెంకట్రావ్, భద్రాచలం ఎమ్మెల్యే

సైన్స్ ఎగ్జిబిషన్‌ను పరిశీలించడానికి సెయింట్ మేరీస్ పాఠశాలకు విచ్చేసిన భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు... ప్రకృతి హరిత దీక్షకురాలు నైనిక రజువా యొక్క వినూత్న ప్రదర్శనను తిలకించి అభినందించారు. నేటి బాలలే రేపటి పౌరులు కంటే... నేడు వారు చేపట్టే కార్యక్రమాల ద్వారా పెద్దలకు సైతం దిక్సూచిగా మారుతున్నారనడంలో ఆశ్చర్యం



లేదన్నారు. చిన్న వయస్సులోనే ప్రకృతిపట్ల నైనిక రజువాకు ఉన్న ప్రేమను చూస్తుంటే ఎంతో ముచ్చటేస్తుందన్నారు. నైనికా రాజువాను ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్క విద్యార్థి తన యొక్క పుట్టినరోజు, లేదా ఇతర ప్రత్యేక రోజుల్లో మొక్కలను నాటాలని సూచించారు.

గురువు రాజశేఖర్ స్ఫూర్తితోనే...:

నైనిక రజువా, ప్రకృతి హరిత దీక్షకురాలు

చెట్లని కాపాడకపోతే ఇలా మొక్కలను ఇలా వీపున మోయవలసి వస్తుందని మా గురువు, సింగరేణియన్, ప్రకృతి హరిత దీక్ష వ్యవస్థాపకులు, ప్రధాని మోడీ మన్‌కీ బాత్‌లో ప్రశంసలందుకున్న కెఎన్ రాజశేఖర్ 2019లో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. దానిని స్ఫూర్తిగా తీసుకొని నేను ఈ రోజున ప్రదర్శన ఇచ్చాను. ప్రతి ఒక్కరిలో మొక్కల పెంపకంపై అవగాహన పెంచడమే నా యొక్క ముఖ్య ఉద్దేశ్యం. రేపు మా లాంటి పిల్లల భవిష్యత్తు అంధకారం కాకుండా,గాలి కాలుష్య సమస్యలు మారుమూల గ్రామాల వరకు చేరకుండా ప్రతి ఒక్కరిని మేల్కొలిపి మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించే విధంగా అవగాహన కల్పించడమే నా ప్రాజెక్టు లక్ష్యం.

# ఐటిడిఏ భద్రాచలంలో రాజ్యాంగ దినోత్సవం..

## గిరిజనుల అభ్యున్నతే మా లక్ష్యం: ఏ పీ ఓ జనరల్ డేవిడ్ రాజ్



నివాస్ న్యూస్, భద్రాచలం ఐటిడిఏ పరిధిలో పనిచేస్తున్న అధికారులు గిరిజనులకు సంక్షేమ పథకాలు అందించి వారి జీవనోపాధికి చేయూతనివ్వాలని ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ పిలుపునిచ్చారు. బుధవారం ఐటిడిఏ సమావేశ మందిరంలో రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఆయన మాట్లాడారు. భారత రాజ్యాంగం రూపుదిద్దుకోవడానికి అంబేద్కర్ రెండేళ్లు పైగా కష్టపడ్డారని,1950 జనవరి 26న అమలులోకి వచ్చిన రాజ్యాంగం దేశ ప్రజలకు స్వేచ్ఛ, సమానత్వం, న్యాయాన్ని అందించిందని తెలిపారు.జీవన హక్కు, వ్యక్తిగత స్వేచ్ఛను రాజ్యాంగం ఇచ్చిందని,ప్రజాస్వామ్యం నిలకడగా ఉండటానికి రాజ్యాంగం పునాది అని చెప్పారు.సామాజిక – ఆర్థిక అసమానతలు తొలగించడంలో రాజ్యాంగం ముఖ్య పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. గిరిజనులకు హక్కుగా లభించాల్సిన పథకాలు పారదర్శకంగా అందించాలి. అప్పుడు ఉద్యోగ ధర్మానికి సార్థకత చేకూరుతుందని డేవిడ్ రాజ్ అభిప్రాయపడ్డారు.ఈ సందర్భంగా ట్రైబల్ వెల్ఫేర్ ఈఈ మధుకర్ అంబేద్కర్ చిత్రాలను అధికారులకు అందజేశారు. అనంతరం డేవిడ్ రాజును అధికారులు శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో డి.డి.అశోక్, ఏవో రాంబాబు,డీఎంజిసిసి సమ్మయ్య,ఏపీవో వేణు, డిటిఆర్ఓ లక్ష్మీనారాయణ, హెచ్ఎన్‌టీసీ ఉదయ్‌కుమార్, డీఎస్ఓ ప్రభాకర్,మేనేజర్ ఆదినారాయణ,జేడీఎం హరికృష్ణ,ఐటిడిఏ కార్యాలయ వివిధ విభాగాల పర్యవేక్షకులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరామహిళా చీరలు కాదు మాకు కావాల్సింది నర్వ మండలానికి ప్రభుత్వ జూనియర్ కళాశాల

## ఎస్ ఎఫ్ ఐ. జిల్లా ఉపాధ్యక్షులు కేయం.మహేందర్

నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా. మక్తల్ నియోజకవర్గ0 ప్రతి మండల కేంద్రంలో ఏర్పాటు చేసినట్టుగానే నర్వ మండలానికి కూడా ప్రభుత్వ జనరల్ కళాశాల కావాలి పదవ తరగతి కంప్లీట్ అయిన విద్యార్థులు ఇంటర్మీడియట్విద్యకు దూరమై చాలా దూరం పోయి చదవలేక విద్యకు దూరమైనటువంటి ప్రాంతం ఈ నడిగడ్డ ప్రాంతం నర్వ కాబట్టి బస్సు సౌకర్యాలు సరిగ్గా లేవు రవాణ రోడ్డు సౌకర్యాలు లేవూ రావు ఇరకాటంగా బస్ లు అవీ సమయానికి రానే రావు కానీ నర్వలోనే జూనియర్ కళాశాల ఏర్పడితే కాళ్లనడక నడిచైనా సరే వేము మండల పరిధిలోని అన్ని గ్రామాల విద్యార్థులు.చదువుకుంటాం మాకు మండలంలోనే కావాలని చెప్పేసి చాలామంది విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు వాపోతున్నారు కాబట్టి నర్వ మండలానికి ఖచ్చితంగా ప్రభుత్వ జూనియర్ జనరల్ కళాశాల కావాలి. ఎలక్షన్ లో గెలిచిన వెంబడే ఏర్పాటు చేస్తానని జాన్ ర గుట్ట పాతర్ చెడ్ కు వెళ్ళే దారిలో గుట్ట తవ్వారు కానీ పునాది కూడా వెయ్యలేదు ఎందుకో తెలియదు కానీ తెలవాల్సిందల్లా ఎప్పుడూ ఎప్పటి లోపల జూనియర్ కళాశాల ఏర్పాటు చేస్తారో ఖచ్చితంగా జవాబుదారిగా దుల్లా కేసిఆర్ ప్రభుత్వం లా కేజీ టూ పీజీ అంటూ పదేళ్లు మోసం చేశారు మీరూ మీ కాంగ్రెస్ పార్టీ



ప్రభుత్వం కూడా 5, 10 ఏలుదామని ఇచ్చిన హామీలు అమలు చెయ్యకుండా నిర్లక్ష్యం చేస్తే నర్వ మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు విధ్యార్థులు విద్యార్థి సంఘాల నాయకులు వివిధ రాజకీయ పార్టీల నేతలూ తిరగబడే రోజు వస్తుందని ఈ ఎలక్షన్స్ కన్నా ముందే ముక్కు సూటిగా చెబుతున్నాం సమాధానం ఇవ్వాలనీ, 2023 సంవత్సరంలో ఓట్లు వేయించుకొని గెలిచిన మక్తల్ పశుసంవర్ధక,డైరీ మత్స్య ,పాడి పరిశ్రమ, క్రీడా యువజన సర్వీస్ ల శాఖ రాష్ట్రమంత్రి వర్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి విద్యా వైద్య రవాణ రోడ్డు సౌకర్యాల పరంగా వెనుకబడిన ప్రజల అందరికీ స్పందించాలని కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో ఎస్ ఎఫ్ ఐ. నాయకులు నవీన్ కుమార్ యాదవ్, నరేందర్ , స్వాతి తదితరులు పాల్గొన్నారు

# మళ్లీ తెరపైకి ఎన్‌జెఏసి

న్యూఢిల్లీ : రాజ్యాంగ కోర్టులకు జ్యుడీషియల్ నియా మకాలు జరిపే కొలీజియం వ్యవస్థకు ముగింపు పలికి జాతీయ జ్యుడీషియల్ నియామకాల కమిషన్ (ఎన్‌జెఏసి)ను పునరుద్ధరించాలనే పిటిషన్‌ను పరిశీలిస్తామని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ బుధవారం తెలిపారు. ఎన్‌జెఏసిని సుప్రీంకోర్టు కొట్టివేయడం చాలా పెద్ద తప్పని పిటిషన్ వ్యాఖ్యానించింది. ఈ పిటిషన్ భారత ప్రధాన న్యాయమూర్తిని, సుప్రీం కోర్టు కొలీజియాన్ని, కేంద్ర ప్రభుత్వాన్ని, కొన్ని రాజకీయ పార్టీలను ప్రతివాదులుగా చేర్చింది. లీడ్ పిటిషనర్ అయిన న్యాయవాది మాథ్యూస్ జె.నెడుంపరా 76వ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఈ పిటిషన్ గురించి మౌఖికంగా ప్రస్తావించారు. ప్రజల ఇష్టాన్ని నలుగురు న్యాయమూర్తుల అభిప్రాయం ద్వారా భర్తీ చేయడానికి ఉద్దేశించారని పేర్కొంటూ ఎన్‌జె ఏసిను 2015లో సుప్రీం కోర్టు కొట్టివేసింది. 2015లో ఇచ్చిన తీర్పును రద్దు చేసినట్లుగా ప్రకటించాలని తాజా పిటిషన్ కోరింది. "కొలీజియం ఉనికిలోకి వచ్చినప్పటి నుండి అత్యున్నత న్యాయవ్యవస్థకు జరిగే నియామకాలు 'ఒక మిస్టరీలో చుట్టబడి' వుంటు న్నాయి. ఎక్కడా కూడా ఎలాంటి పారదర్శకత వుండడం లేదు. జ్యుడీషియరీలో కూడా దీనిపై అసంతృప్తి వ్యక్తమైంది. ప్రజల అభీష్టానికి ప్రాతినిధ్యం వహించే పార్లమెంట్ తన రాజ్యాంగ అధికారాల ప్రక్రియలో భాగంగా 99వ రాజ్యాంగ సవరణ చట్టాన్ని, ఎన్‌జెఏసి చట్టాన్ని తీసుకువచ్చింది. అయితే, ఆ చట్టాలను ఈ కోర్టే కొట్టివేసింది.

# కాళీమాత విగ్రహాన్ని మేరీమాతగా మార్చిన పూజారి ముంబైలో కలకలం

## ముంబై కాళీ ఆలయంలో అమ్మవారి విగ్రహం ధ్వంసం
## మేరీమాత రూపంలోకి విగ్రహాన్ని మార్చిన ఆలయ పూజారి
## కలలో దేవతే చెప్పిందని పూజారి వింత వాదన
## పూజారిని అరెస్ట్ చేసి విచారిస్తున్న పోలీసులు
## విగ్రహాన్ని పూర్వస్థితికి తీసుకువచ్చిన అధికారులు

**హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 26**

ముంబై శివారు చెంబూర్‌లోని ఒక కాళీమాత ఆలయంలో విగ్రహాన్ని మేరీమాత రూపంలోకి మార్చడం తీవ్ర కలకలం రేపింది. ఈ ఘటనకు బాధ్యుడిగా భావిస్తున్న ఆలయ పూజారిని పోలీసులు అరెస్ట్ చేసి విచారణ చేపట్టారు. భక్తుల ఫిర్యాదుతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. చెంబూర్‌లోని అనిక్ విలేజ్‌లో ఉన్న హిందూ శ్మశానవాటికలోని కాళీ ఆలయంలో శనివారం ఈ ఘటన జరిగింది. కాళీమాత నల్లటి విగ్రహానికి తెలుపు రంగు పూసి, బంగారు వస్త్రాలు, సిలువతో కూడిన కిరీటాన్ని అలంకరించారు. అమ్మవారి చేతిలో శిశువు ఏసును పోలిన బొమ్మను ఉంచారు. గర్భగుడి నేపథ్యాన్ని కూడా ఎర్రటి వస్త్రం, పెద్ద సిలువతో మార్చేశారు. ఇది చూసి భక్తులు దిగ్భ్రాంతికి గురయ్యారు. దీనిపై పూజారిని ప్రశ్నించగా, కలలో కాళీమాత కనిపించి తనను మేరీమాత రూపంలో అలంకరించమని చెప్పిందని సమాధానమిచ్చాడు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే రంగంలోకి దిగారు. ఎలాంటి పుకార్లు వ్యాపించకుండా, ఉద్రిక్తతలు పెరగకుండా ఉండేందుకు పోలీసుల సమక్షంలోనే విగ్రహాన్ని తిరిగి పూర్వస్థితికి మార్చారు. పూజారిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరచగా, రెండు రోజుల పోలీస్ కస్టడీకి అనుమతి లభించింది. మతపరమైన మనోభావాలను దెబ్బతీసినందుకు భారతీయ న్యాయ సంహిత సెక్షన్ 299 కింద కేసు నమోదు చేశారు. ఈ చర్య వెనుక అసలు ఉద్దేశం ఏమిటి? ఇతరుల ప్రమేయం



ఉందా? అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘటనను విశ్వహిందూ పరిషత్, భజరంగ్ దళ్ తీవ్రంగా ఖండించాయి. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశాయి.

# తిరువూరు ముక్ ప్రజా గళం న్యూస్ కార్యాలయంలో - జై భీమ్ సేవాదళం(భారత్)ఆధ్వర్యంలో

**ఘనముగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు!**
**రాజ్యాంగ చట్టాలకు అనుగుణంగా అధికారులు-నాయకులు-అందరూ నడుచుకోవాలి!**
**జై భీమ్ సేవా దళం(భారత్) మహిళా అధ్యక్షురాలు-భ్రమరాంబ!**






తిరువూరు ప్రతినిధి మెహర్ బాబా నివాస్ న్యూస్:నవంబర్.27 తిరువూరు ప్రజా గళం న్యూస్ కార్యాలయం నందు జై భీమ్ సేవా దళం భారత్ ఆధ్వర్యంలో ఘనముగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా జై భీమ్ సేవాదళం (భారత్)మహిళా అధ్యక్షురాలు మాట్లాడుతూ రాజ్యాంగ చట్టాలకు అనుగుణంగా నడవాలని అన్నారు.

ప్రజాపక్ష నేత.మెహర్ బాబా మాట్లాడుతూ.

భారత దేశానికి అతి పవిత్రమైన, అతి పెద్ద పండుగ రోజు 26 నవంబర్ 1949–భారత రాజ్యాంగాన్ని ఆమోదించిన రోజు అని ఈరోజు మన బావ ప్రకటన పూర్తి స్వేచ్ఛను మరియు ప్రాథమిక హక్కులు లాంటి వరాలను భారత రాజ్యాంగం ద్వారా మనకు ప్రసాదించి,మనమంతా భారతీయులం,మన దేశ సమగ్రతను,దేశ ప్రయోజనాలను మనందరం కాపాడుకుంటూ ఐక్యమత్యంతో మనల్ని ముందుకు నడిపించే గొప్ప దర్శిక కర్త అయినటువంటి గొప్ప రాజ్యాంగాన్ని మరియు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వారిని స్మరించుకోవటం ప్రపంచమంతా కుల.మత.అనే భేదాలు లేకుండా చిన్న పిల్లల దగ్గర నుండి ప్రపంచ అధికారులు వరకు ఇది ఒక పండుగ వాతావరణమని జరుపుకోవడం సంతోషమని. ప్రజా పక్షుల యొక్క మెహర్ బాబా తెలిపారు.

# కాకినాడ ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్యం అందక వ్యక్తి మృతి






**కాకినాడ జిల్లా నివాస్ న్యూస్ నవంబర్ 26**

గత ఆదివారం పొలంలో పని చేస్తూ పక్షవాతానికి గురయిన ప్రత్తిపాడుకి చెందిన గళ్ళ గోదారయ్య.. ఆయనను కాకినాడ గవర్నమెంట్ ఆస్పత్రిలో చేర్పించిన కుటుంబ సభ్యులు, ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగికి కేవలం ఒక సెలైన్ పెట్టి, రెండు మాత్రలు మాత్రమే ఇచ్చి నిర్లక్ష్యంగా వదిలేయడంతో ప్రాణాలు కోల్పోయిన గోదారయ్య. దీంతో ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఆ కుటుంబీకులు ఆవేదనతో ప్రశ్నిస్తున్నారు ఆగస్టు నెల నుండి ఇప్పటివరకు కాకినాడ గవర్నమెంట్ ఆస్పత్రిలో సరైన వైద్యం అందక 6గురు వ్యక్తులు

# బ్రోకర్లుగా వ్యవహరిస్తున్న డాక్యుమెంట్ రైటర్లు



**అన్నమయ్య జిల్లా నివాస్ న్యూస్ నవంబర్ 26**

బి.కొత్తకోట సబ్ రిజిస్టర్ కార్యాలయంలో బ్రోకర్లుగా వ్యవహరిస్తున్న డాక్యుమెంట్ రైటర్లు. సబ్ రిజిస్టర్ కార్యాలయంలో లో ఫీజు ఇవ్వాలని కొనుగోలు అమ్మకందారులపై ఒత్తిడి చేస్తున్న రైటర్లు. 1%డబ్బులు ఇస్తేనే రిజిస్ట్రేషన్లు జరుగుతాయని లేనిపక్షంలో రిజిస్ట్రేషన్లు జరగవని ఖరాఖండిగా చెబుతున్న రైటర్ల ఆడియో వైరల్.

బి.కొత్తకోట పట్టణానికి చెందిన రామ్మూర్తి అనే వ్యక్తి నుండి వన్ పర్సెంట్ డబ్బులు ఇవ్వాలని మొత్తం డబ్బు ముందుగానే చెల్లిస్తే రిజిస్ట్రేషన్ లు చేస్తామని తెలిపిన ఓ డాక్యుమెంట్ రైటర్ కిట్టన్న.

తనకు అన్యాయం జరిగిందని తనకు భూమి ఉన్న రిజిస్ట్రేషన్లు చేయడానికి వీలులేదని చెప్పడంతో మీడియాను ఆశ్రయించిన బాధితుడు రామ్మూర్తి

సబ్ రిజిస్టర్ కార్యాలయంలో డాక్యుమెంట్ రైటర్లు దగ్గరుండి రిజిస్ట్రేషన్ లో ప్రక్రియను కొనసాగిస్తున్న వైనం.

సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఆపరేటర్లుగా వ్యవహరిస్తున్న ప్రైవేటు వ్యక్తులు

కానీ సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఎటువంటి ఆపరేటర్లు ఔట్సోర్సింగ్ సిబ్బంది లేరని కేవలం తనతోపాటు నలుగురు సిబ్బంది మాత్రమే ఉన్నారని బుఖాయిస్తున్న సబ్ రిజిస్టర్ వెంకటేశ్వర్లు.

సబ్ రిజిస్టర్ కార్యాలయం ఆవరణంలో డాక్యుమెంట్ రైటర్ గా వ్యవహరిస్తున్న వారికి ఏ ఒక్కరికి అనుమతులు లేవని వారు ప్రైవేటు వ్యక్తులని వారు తీసుకొచ్చిన డాక్యుమెంట్లను మేము రిజిస్ట్రేషన్లు చేయవిడం లేదంటూ కప్పిపుచ్చుతున్న సబ్ రిజిస్టర్...

# శబరిమలలో మళ్లీ పెరిగిన రద్దీ



**హైదరాబాద్/నివాస్ న్యూస్ నవంబర్ 26**

శబరిమలలో మళ్లీ భక్తుల రద్దీ పెరిగింది.వారం క్రితం మాదిరిగా శబరిమల సన్నిధానంలో ఇసుకేస్తే రాలనంతగా అయ్యప్ప భక్తులు కనిపిస్తున్నారు. దీంతో.. అయ్యప్పస్వామి దర్శనానికి 4–5 గంటల సమయం పడుతోంది. మండల పూజ సీజన్లో భాగంగా ఈనెల 16న శబరిమలలోని అయ్యప్పస్వామి ఆలయం తలుపులు తెరుచుకోగా.. తొలి నాలుగు రోజుల్లో రికార్డుస్థాయిలో భక్తులు దర్శనానికి తరలివచ్చారు. వారంరోజుల్లో ఆరున్నర లక్షల మంది భక్తులు అయ్యప్ప స్వామి వారిని దర్శించుకున్నారు.

# కార్పొరేట్ల కోసమే లేబర్ కోడ్‌లు




**నివాస్ న్యూస్ ప్రతినిధి**

: కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్పొరేట్లకు లబ్ధి చేకూర్చేందుకు అత్యంత దుర్మార్గంగా కార్మిక చట్టాలను రద్దు చేసి లేబర్‌కోడ్లను తీసుకొస్తోందని సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బివి.రాఘవులు అన్నారు. లేబర్ కోడ్స్‌ను వ్యతిరేకిస్తూ బుధవారం రాష్ట్రవ్యాప్తంగా కార్మిక, రైతు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆందోళనలు, నిరసనలు జరిగాయి. కేంద్రం తీసుకొస్తున్న లేబర్‌కోడ్స్ వల్ల ఆధునిక బానిసత్వం రానుందని, వెంటనే వెనక్కి తీసుకోవాలని కార్మిక సంఘాలు డిమాండ్ చేశాయి. లేబర్ కోడ్స్ నోటిఫికేషన్ పత్రాలను దహనం చేశాయి.

శ్రీ సత్యసాయి జిల్లా కదిరిలో బివి. రాఘవులతో పాటు సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.రాంభూపాల్ హాజరయ్యారు. కదిరి ఆర్అండ్‌బి అతిథి గృహం నుంచి కాలేజీ సర్కిల్ మీదుగా అంబేద్కర్ సర్కిల్ వరకు నిరసన ప్రదర్శన నిర్వహించారు. రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకుని అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేశారు. అనంతరం సభనుద్దేశించి రాఘవులు మాట్లాడుతూ%ౌ% నాలుగు లేబర్‌కోడ్లు అమల్లోకి వస్తే కార్మికుల జీతభత్యాలు, ఉద్యోగ భద్రత, రక్షణ, ఆరోగ్యం వంటి వాటిపై తీవ్ర ప్రభావం చూపుతాయని వివరించారు. పోరాడి సాధించుకున్న కార్మికుల హక్కులను కేంద్ర ప్రభుత్వం కాలరాస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మికుల శ్రమను కార్పొరేట్లకు దోచి పెట్టేలా కేంద్రం నిర్ణయాలు చేస్తోందన్నారు. లేబర్‌కోడ్లను కార్మికులందరూ ముక్తకంఠంతో ఎదిరించి అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.రాంభూపాల్ మాట్లాడుతూ%ౌ% కార్మిక వ్యతిరేక నిర్ణయాలను కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్నా రాష్ట్ర ప్రభుత్వం ప్రశ్నించకపోవడం సిగ్గుచేటన్నారు. కార్మికులకు అన్యాయం చేసేలా లేబర్‌కోడ్లను తీసుకుని వస్తే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.నెల్లూరులో గాంధీ బొమ్మ నుంచి విఆర్‌సి సెంటర్ మీదుగా కలెక్టరేట్ వరకు నిరసన నిర్వహించారు. సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.అజరుకుమార్ మాట్లాడుతూ సంస్కరణల పేరుతో 29 చట్టాలన్నింటినీ నాలుగు లేబర్ కోడ్స్‌గా మార్పు చేసి కార్పొరేట్ శక్తులకు, పెట్టుబడిదారులకు లాభం చేకూరేందుకు అనువుగా కేంద్రం నిర్ణయం తీసుకుందని విమర్శించారు. తిరుపతి కలెక్టరేట్ వద్ద సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కందారపు మురళి మాట్లాడుతూ%ౌ% మహిళా కార్మికులకు ఏ మాత్రం శ్రేయస్కరం కాని ఈ లేబర్‌కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం డిప్యూటీ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. చిత్తూరులో గాంధీ విగ్రహం వద్ద ధర్నా చేశారు.

# 30వ వార్డు ప్రజలకు అండగా కరుణాకర్ సేవలు మరువలేనిది.

**సొంత డబ్బులతో రోడ్లు – డ్రైనేజీ సమస్యల పరిష్కారం వాసవి క్లబ్ లో సేవలు.**
**ప్రజల మనసులు గెలుచుకున్న మానవతావాది**









**సంగారెడ్డి,నవంబర్ 26 నివాస్ న్యూస్..**

ఎన్నిసార్లు అధికారులను, స్థానిక నాయకులను వేడుకున్నా పరిష్కారం రాక నిరాశలో మునిగిపోయిన 30వ వార్డు ప్రజలకు చివరకు అండగా నిలిచింది ఒక సామాన్య సేవామూర్తి చంద్రిక కరుణాకర్. వర్గం – కులం – పార్టీ అనే బేధాలు లేకుండా, ప్రజల సమస్యలే తన సమస్యలుగా భావించి ముందడుగు వేసిన ఆయన సేవలు ఇప్పుడు వార్డంతా చర్చనీయాంశమయ్యాయి. కాలనీ పర్యటించి సమస్యలు విన్న కరుణాకర్ బాలాజీ నగర్ కాలనీలో పర్యటించిన కరుణాకర్,ఒక్కో ఇంటి వాసులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. వార్డులో తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ. ఏ సమస్య వచ్చినా మీ కోసం నేను ఉన్నాను.మీ ఇబ్బందులు పరిష్కరించటం నా బాధ్యత” అని ధైర్యం చెప్పడంతో ప్రజల్లో నూతన ఆశ కలిగింది డ్రైనేజీ సమస్యకు తక్షణ స్పందన సాయి కృష్ణనగర్‌లో ఏళ్ల తరబడి కొనసాగుతున్న డ్రైనేజీ సమస్యను అధికారులు పరిష్కరించలేని పరిస్థితి. కమిషనర్ కార్యాలయం దాకా వెళ్లినా ఫలితం కనిపించలేదు. అయితే కాలనీవాసులు చెబుతూ కరుణాకర్ సార్‌కు చెప్పగానే వెంటనే స్పందించారు. తన వంతు సహాయం చేయడానికి ముందుకు వచ్చారు.వర్కర్లు దొరకక కొంత ఆలస్యం అయినా,పని ఆపేశాడని ప్రచారం పూర్తిగా అబద్ధం. అని స్పష్టం చేశారు. కాలనీవాసులు ఆయనపై జరుగుతున్న దురుద్దేశపూర్వక అసత్య ప్రచారాన్ని తీవ్రంగా ఖండించారు. గుంతల మయం అయిన రోడ్లకు ఆయనే ‘నాథుడు’ వర్షాలతో పూర్తిగా ధ్వంసమైన 30వ వార్డు రోడ్లు, ప్రజలకు తీవ్ర ఇబ్బందిని కలిగించాయి. ఎవరూ పట్టించుకోని పరిస్థితి. ఈ దృశ్యం చూసి చలించిన కరుణాకర్, సొంత డబ్బులతోనే రోడ్ల గుంతలను నింపించే పనులు చేపట్టారు.ఎటువంటి ప్రచారం లేకుండా, ఎటువంటి రాజకీయ ఆశలు లేకుండా చేసిందంతా ప్రజల కోసమే. ప్రజలు ప్రశంసిస్తూ ఎన్నికల సమయంలో మాత్రమే కనిపించే నాయకులు కాదు మాకు నిజంగా తోడుగా నిలిచింది కరుణాకర్ గారే. అని అభిప్రాయపడ్డారు. ప్రజలు చెప్పిన మాట ఓట్లలో కనిపించే సంకల్పం వార్డంతా ఇప్పుడు ఒకే మాట వినిపిస్తోంది “కౌన్సిలర్‌గా నిలిస్తే కరుణాకర్‌కే మా ఓటు” ప్రజలకు చేసిన సేవలు, మాట నిలబెట్టుకునే ధైర్యం, మానవత్వంతో ముందడుగు వేయడం ఇవన్నీ ఆయనను ప్రజల హృదయాల్లో నిలబెట్టాయి. మానవత్వం ఉన్న మనిషికి ప్రజల వందనం సామాన్య ప్రజల కష్టాలను తమవిగా భావించి పరిష్కారం చూపే వ్యక్తులే అసలు నాయకులు. అలాంటి వ్యక్తే చంద్రిక కరుణాకర్ అని 30వ వార్డు ప్రజలు గర్వంగా చెబుతున్నారు. ప్రజల మాటల్లో అతడు మా మధ్యనున్న మనిషి మా కోసం పోరాడే మనిషి అతడికి మా ఆశీర్వాదం, మా ఆదరణ ఎప్పటికీ ఉంటుంది.”

# సోషలిజంతోనే సమానత్వం

అనంతపురం ప్రతినిధి : తారతమ్యాల్లేని సమసమాజ నిర్మాణం సోషలిజంతోనే సాధ్యమని సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బివి.రాఘవులు పేర్కొన్నారు. ‘సోషలిజం ఔన్నత్యం – సామ్రాజ్యవాద ప్రమాదం’ అనే అంశంపై సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో అనంతపురంలోని లలిత కళాపరిషత్ హాలులో బుధవారం సదస్సు జరిగింది. దీనికి ముందు నగరంలోని ఆర్ట్స్ కళాశాల మైదానం నుంచి టవర్ క్లాక్ మీదుగా సప్తగిరి సర్కిల్ వరకు రెడ్‌షర్టు వలంటీర్ల ప్రదర్శన నిర్వహించారు. సిపిఎం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వందలాది మంది ఎర్ర రంగు దుస్తులతో మార్చ్‌ఫాస్టు చేశారు. జిందాబాద్ సిపిఎం అంటూ సాగిన ఈ ప్రదర్శన అందరినీ ఆకర్షించింది. అనంతరం సిపిఎం నగర కార్యదర్శి వి.రామిరెడ్డి అధ్యక్షతన జరిగిన సదస్సులో బివి.రాఘవులు ప్రసంగించారు.1917లో రష్యాలో జార్ చక్రవర్తిని పదవీచ్యుతిని చేసి కార్మికులు, కర్షకులు రాజ్యాధికారం చేపట్టారని, అప్పటి నుంచి 50 ఏళ్లపాటు రష్యాలో సోషలిస్టు ప్రభుత్వం ప్రజలకు విద్య, వైద్యం, ఉపాధి, ఇలా అన్ని రంగాల్లో సమానత్వం సాధించిందని గుర్తు చేశారు. ప్రపంచం మొత్తం సోషలిజం వైపు చూస్తున్న తరుణంలో పెట్టుబడిదారీ వ్యవస్థ కుట్రలు పన్ని ఆ ప్రభుత్వాన్ని కూల్చివేసిందని వివరించారు. ప్రస్తుతం చైనా, క్యూబా తదితర దేశాలు పెట్టుబడిదారీ వ్యవస్థకు ప్రత్యామ్నాయంగా నిలుస్తున్నాయన్నారు. సోషలిజంలో దేశాభివృద్ధి ఏ రకంగా ఉంటుందన్నది గతంలో రష్యా చాటిందని, ఇప్పుడు చైనా దీన్ని చాటుతోందని పేర్కొన్నారు. పెట్టుబడిదారీ వ్యవస్థ ఎప్పుడూ ధనిక, పేదల మధ్య తారతమ్యాలను పెంచుతుందని వివరించారు. అగ్రగామి దేశంగా ఉన్న అమెరికాలోనూ ఈ తారతమ్యాలు స్పష్టంగా కనిపిస్తున్నాయన్నారు. తినడానికి తిండి, గూడులేని వారు అక్కడా ఇప్పటికీ పది శాతం మందిపైగా ఉన్నారని తెలిపారు. ఈ సమస్యలను పరిష్కరించి ప్రత్యామ్నాయం చూపుతానని ముందుకొచ్చినందుకే ఆ దేశంలోని న్యూయార్క్ నగర మేయర్‌గా సోషలిస్టు మమ్దానీని ప్రజలు ఎన్నుకున్నారని, ఆయనను గెలవనీయకూడదని కార్పొరేట్లు, పెట్టుబడుదారులు చేసిన ప్రయత్నాలు ఫలించలేదని వివరించారు.

# డిమాండ్ వున్న పంటలను పండించండి







నెల్లూరు రూరల్ ( విడవలూరు) నివాస్ న్యూస్ ప్రతినిధి నవంబర్ 26 శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కోవూరు నియోజకవర్గం విడవలూరు మండలం పార్లపల్లి గ్రామం లోరైతన్నా మీకోసం కార్యక్రమంలో కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ కోవూరు నియోజకవర్గంలో 20 ఏళ్లుగా అపరిష్కృతంగా వున్న సాగునీటి కాలవల్లో సిల్ట్ క్లియరెన్స్ సమస్యను పరిష్కారం పట్ల కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి సంతృప్తి వ్యక్తం చేశారు పార్లపల్లి గ్రామంలో పొలంగట్లపై నిర్వహించిన రైతన్నా.. మీకోసం కార్యక్రమంలో పాల్గొన్న ఆమె కూటమి ప్రభుత్వ వ్యవసాయ సంక్షేమ విధానాలను రైతులకు వివరించారు. పార్లపల్లిలో టిడిపి నాయకులు మరియు రైతులు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి కి ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ చిన్న, సన్నకారు రైతుల కోసమే యూరియా కార్డుల విధానాన్ని ప్రభుత్వం ప్రవేశ పెట్టిందన్నారు. విమర్శలు చేయడం తప్ప ప్రతి పక్షాల వల్ల వరిగేదేమి లేదనన్నారు. ఆధునిక పద్ధతుల ద్వారా వ్యవసాయం చేసి అధిక దిగుబడులు సాధించాలని ఆమె రైతులకు సూచించారు. వ్యవసాయానికి ఉపయోగపడే ఆధునికి యంత్ర పరికరాలను ప్రభుత్వం సబ్సిడీపై అందిస్తుందని వ్యవసాయ శాఖ అధిరులను పంప్రదించి పూర్తి వివరాలు తెలుసుకొని రైతులు లబ్ది పొందాలని కోరారు. డిమాండ్ వున్న పంటలను పండించాలని ఆమె రైతులను కోరారు ప్రజల అవసరాలను గుర్తించి సుపారిపాలన అందిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి ఆమె కోవూరు నియోజకవర్గ రైతాంగం తరుపున ఆమె ధన్యవాదాలు తెలియ చేశారు. యూరియా కొరతపై ప్రతి పక్షాలు అనవసర అసత్య ప్రచారం చేస్తున్నాయని, రైతులకు ఇప్పటికే రెండు విడతలు యూరియా పంపిణి చేశామని త్వరలో మరో విడత పంపిణీ చేస్తామన్నారు. రైతుల సాధక బాధలు ప్రత్యక్షంగా తెలుసుకోవడమే రైతన్నా మీకోసం కార్యక్రమ లక్ష్యమన్నారు. సూపర్ సిక్స్ హామీల అమలులో భాగంగా ఇప్పటికే రెండు విడతలుగా అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేసిన విషయాన్ని ఉటంకిస్తూ సాంకేతిక కారణాలతో ఎవరికైన అన్నదాత సుఖీభవ అందకుంటే సచివాలయంలో వివరాలు నమోదు చేయాలని సూచించారు. భగవంతుడి దయ వల్ల కోవూరు నియోజకవర్గంలో ఎటువంటి సాగునీటి సమస్యలు లేవని ఆయకట్టు చివరి ఎకరాకు సైతం సాగునీరందించేందుకు కాలువలలో పూడిక తీసిన విషయాన్ని ఆమె రైతులకు గుర్తు చేస్తూ ఎక్కడైనా సిల్ట్ క్లియరెన్స్ సమస్య ఉంటే తన దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఎ డీ అనిత, విడవలూరు టిడిపి అధ్యక్షులు ఏటూరి శ్రీహరి రెడ్డి, టిడిపి నాయకులు అడపాల శ్రీధర్ రెడ్డి, బెజవాడ వంశీకృష్ణారెడ్డి, చెముకుల కృష్ణ చైతన్య, ఆడపాల జనార్దన్ రెడ్డి, పాశం శ్రీహరి రెడ్డి, సత్యం రెడ్డి, రామిశెట్టి వెంకటేశ్వర్లు పూండ్ల ఏసోబు, వెంకటరమణయ్య మరియు టిడిపి క్లస్టర్, యూనిట్, బూత్ కమిటీ కన్వీనర్లు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలే లక్ష్యంగా దూసుకుపోతున్న ఎమ్మెల్యే ప్రవీణ్..





క్రోసూరు నివాస్ న్యూస్ ప్రతినిధి నవంబర్ 26. క్రోసూరు మండలం బయ్యవరం గ్రామంలో జరిగిన 100 రోజులు 100 గ్రామాల ప్రజల వద్దకు ప్రవీణ్ కార్యక్రమంలో భాగంగా 4 వ రోజు బుధవారం రోజు గాంధీ బొమ్మ దగ్గర ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ పాల్గొని ఆయన మాట్లాడుతూ తమ సమస్యలు విన్నవించుకునేందుకు తరలి వచ్చిన గ్రామస్థులు. ప్రజల సమస్యను నేరుగా విని వాటిని పరిష్కరించేలా ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రతి ఒక్కరి సమస్యను పరిశించే దిశగా 100 రోజులు 100 గ్రామాల పర్యటన సాగుతుందన్న ఎమ్మెల్యే భాష్యం చెప్పారు. రెవెన్యూ సమస్యలను చిత్త శుద్ధితో పరిష్కరించేలా కార్యాచరణ ప్రణాళికలు రూపొందిస్తున్నామని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ తెలిపారు. అలాగే గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలను ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ తనికి చేశారు. విద్యార్థులతో మాట్లాడి నిర్మాణంలో ఉన్న ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అదనపు గదులను పరిశీలించారు. గ్రామంలోని సచివాలయాన్ని సందర్శించి రికార్డులను పరిశీలించారు. అధికారులు గ్రామ ప్రజల సమస్యలను పరిష్కరించే విధంగా సేవా భావంతో పని చేయాలని ఆయన సూచించారు. ప్రతి విషయం పై రికార్డులను నమోదు చేయాలని అన్నదాత సుఖీభవ సమస్యలను పరిష్కరించేలా వ్యవసాయ అధికారులు పని చేయాలన్న ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ తెలిపారు. రైతులను ఇబ్బంది పెడితే తగిన చర్యలు తీసుకుంటామనిఎమ్మెల్యే హెచ్చరించారు. జల జీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికి త్రాగు నీరు అందించేలా పని చేయాలని అధికారులను సూచించారు. గ్రామంలో ఉన్నా గుంతలు పూడ్చి, డ్రైనేజీ పూడికలు తీయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈకార్యక్రమంలో మండల టిడిపి పార్టీ అధ్యక్షులు మొగల్ జాన్ , మండల తహశీల్దార్ వివి నాగరాజు, డిప్యూటీ ఎంపిడిఓ శ్రీనివాసరావు, డిటి. శ్రీనివాసరావు, మండల ఆయా శాఖల అధికారులు మరియు బయ్యవరం గ్రామ సర్పంచ్ చెన్నవరపు కాశీమ్మ శ్రీనివాసరావు, తలారి కోటేశ్వరరావు ఉప సర్పంచ్. పంచాయతీ కార్యదర్శి యడ్ల శ్రీనివాసరావు, టిడిపి పార్టీ నాయకులు పైయ్యావుల శివ నారాయణ, గ్రామ పార్టీ అధ్యక్షుడు కె. మోహనరావు. మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మందడి నారాయణ, క్రోసూరు సొసైటీ చైర్మన్ కడియం శివనాగేశ్వరరావు, కొఠారు భాస్కరరావు, గొనెపల్లి పిచ్చయ్య గ్రామ టిడిపి పార్టీ ఉపాధ్యక్షుడు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సాహితీ వేత్తలకు పుట్టినిల్లు మన్యం జిల్లా

పార్వతీపురం : నివాస్ న్యూస్ ప్రతినిధి మన్యం పుస్తక మహోత్సవం ప్రారంభం ప్రజాశక్తి-పార్వతీపురం సాహితీ వేత్తలకు పుట్టినిల్లు పార్వతీపురం మన్యం జిల్లా అని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎన్.ప్రభాకర రెడ్డి పేర్కొన్నారు. ఇక్కడ ఎక్కువ మంది కవులు, సాహితీవేత్తలు, రచయితలు ఉండటం గర్వకారణమని అన్నారు. విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ ఆంధ్రప్రదేశ్ సాంస్కృతికశాఖ, ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ పరిషత్ సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో పార్వతీపురం మన్యం పుస్తక మహోత్సవ ప్రారంభోత్సవ కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించి మాట్లాడారు. కృత్రిమ మేధస్సును ఎదుర్కోవాలంటే ఊహాశక్తి అవసరమని, అది కేవలం పుస్తక పఠనం ద్వారానే లభిస్తుందని అన్నారు. కేవలం సర్టిఫికేట్లు, నూటికి నూరు మార్కులు సాధించడం ద్వారా విద్యార్థులు గొప్పవారు కాలేరని, పాఠ్యపుస్తకాలకు మించిన జ్ఞానాన్ని సంపాదించినప్పుడే మానవ మేధస్సు వికసిస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు. పిల్లల మెదడు కొత్త సవాళ్లను స్వీకరించడానికి సిద్ధంగా ఉండాలంటే, జీవితాన్ని వివిధ కోణాల్లో స్పృశించాలన్నారు. వయసుతో సంబంధం లేకుండా పుస్తక పఠనం ముందు అందరూ పిల్లలే అని గుర్తుచేశారు. పాఠ్యపుస్తకాల్లోని పాఠాలతో పాటు, కథల ద్వారా సమాజంలో జరిగే అంశాలను జోడించి చెప్పే టీచర్లనే పిల్లలు



ఇష్టపడతారని అన్నారు. పార్వతీపురం మన్యం జిల్లాకు సహజ సిద్ధమైన సాహిత్య, సాంస్కృతిక వాతావరణం ఉందని, ఇక్కడ గొప్ప కవులు, రచయితల లక్షణాలు మెండుగా ఉన్నాయని అన్నారు. జిల్లాలోని కవులు, రచయితలు, కళాకారులు, అన్ని రంగాలకు చెందిన వారి వివరాలను సేకరించి ఒక డైరీని రూపొందిస్తున్నామని తెలిపారు. జిల్లాలో కేవలం అప్పుడప్పుడే కాకుండా, నిరంతరం సాహిత్య, సాంస్కతిక కార్యక్రమాలు జరిగేలా రూపకల్పన చేస్తున్నామని, దీనికోసం జిల్లా యంత్రాంగం కృషి చేస్తోందని పేర్కొన్నారు.

# ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం

నివాస్ న్యూస్ ప్రతినిధి భారత రాజ్యాంగ దినోత్సవం కలెక్టరేట్ ఆడిటోరియంలో బుధవారం ఘనంగా జరిగింది. ముందుగా జిల్లా రెవెన్యూ అధికారి ఎస్.శ్రీనివాసమూర్తి, సిపిఓ పి.బాలాజీ, డిఈఓ యు మాణిక్యం నాయుడు, ఇతర జిల్లా అధికారులు భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మార్కెఫెడ్ జిల్లా మేనేజర్ ఎన్.వెంకటేశ్వర్రావు అందరిచేతా ప్రతిజ్ఞ చేయించారు. భారతదేశ ప్రజలమైన మేము భారతదేశాన్ని సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యముగా నిర్మించుకోవడానికి పౌరులందరికీ సాంఘిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని, ఆలోచన, భావప్రకటన, విశ్వాసము, ధర్మము, ఆరాధనలలో స్వేచ్ఛను, అంతస్తు (హెూదా)లోను, అవకాశములోను సమానత్వమును చేకూర్చుటకు మరియు వారందరిలో వ్యక్తి గౌరవమును, జాతి ఐక్యతను మరియు



అఖండతను తప్పక సంరక్షిస్తూ సౌభ్రాతృత్వాన్ని పెంపొందించుటకు సత్యనిష్టాపూర్వకముగా తీర్మానించుకొని 26 నవంబరు 1949న మన రాజ్యాంగపరిషత్తులో పరిగ్రహించి శాసనంగా రూపొందించుకున్న ఈ రాజ్యాంగాన్ని మాకు మేము సమర్పించుకుంటున్నామని ప్రతిజ్ఞ చేశారు.

# జూ. అతిలోక సుందరి సమ్మోహనం



మరోవైపు జాన్వీ కపూర్ నిరంతర ఫోటోషూట్లు వెబ్ లో వైరల్ గా మారుతున్నాయి. బాలీవుడ్ నుంచి టాలీవుడ్కి జాన్వీకపూర్ ప్రయాణం గురించి తెలిసినదే. జాన్వీ సౌత్ లోను వేవ్స్ క్రియేట్ చేస్తోంది. కెరీర్ ఆరంభమే టాలీవుడ్ లో యంగ్ టైగర్ ఎన్టీఆర్ సరసన నటించే అవకాశం అందుకుంది. దేవర లాంటి పాన్ ఇండియా బ్లాక్ బస్టర్ తో ఘనమైన ఎంట్రీ ఇచ్చింది. ఇప్పుడు మగధీర రామ్ చరణ్ సరసన క్రేజీగా స్పోర్ట్స్ బ్యాక్ డ్రాప్ మూవీలో నటిస్తోంది. ఈ సినిమాలో తనకు నటిగా నిరూపించుకునే ఆస్కారం బుచ్చిబాబు కల్పించాడని టాక్ వినిపిస్తోంది. షూటింగుల కోసం జాన్వీ హైదరాబాద్ కి వచ్చి వెళుతోంది. ఇటీవల ముంబై టు హైదరాబాద్ ప్రయాణాలతో బిజీ బిజీగా ఉంది.

# నీ వల్లే నీ వల్లే ఈ మాయే నీ వల్లే.. సిద్ శ్రీరామ్ మార్క్..!

మోహన్ శ్రీవత్స డైరెక్ట్ చేస్తున్న ఈ సినిమాను స్టార్ డైరెక్టర్ మారుతి సమర్పకుడిగా వ్యవహరిస్తున్నారు. కొత్తగా ఏది ప్రయత్నించినా సరే తెలుగు ఆడియన్స్ అలాంటి సినిమాలను భుజాన వేసుకుని సక్సెస్ చేస్తారు. కాన్సెప్ట్ సినిమాలకు ఉన్న డిమాండ్ అది. అందుకే కొత్త కథ ఉంటే చాలు దానికి తగినట్టుగా సినిమా వైబ్ ని క్రియేట్ చేసి దానికి తగిన ప్రమోషన్స్ ని చేస్తున్నారు. యువ దర్శకులు తమకు వచ్చిన ఛాన్స్ ని అన్ని విధాలుగా యూజ్ చేసుకుంటున్నారు. ఇక అలాంటి యువతరం కథతో కొత్త పాయింట్ తో వస్తున్నారు త్రిబాణధారి బార్బరిక్. మోహన్ శ్రీవత్స డైరెక్ట్ చేస్తున్న ఈ సినిమాను స్టార్ డైరెక్టర్ మారుతి సమర్పకుడిగా వ్యవహరిస్తున్నారు. ఈ సినిమాను వానర సెల్యూలాయిడ్ బ్యానర్ పై విజయపాల్ రెడ్డి నిర్మిస్తున్నారు. వశిష్ట ఎన్ సింహా, సత్యరాజ్, సాంచి రాయ్, సత్యం రాజేష్, క్రాంతి కిరణ్, ఉదయ భాను ఇంపార్టెంట్ రోల్స్ లో నటిస్తున్నారు. త్రిబాణధారి బార్బరిక్ సినిమా మోషన్ పోస్టర్ ఫస్ట్ గ్లింప్స్ తోనే ఆడియన్స్ లో ఒక ఇంట్రెస్ట్ ని క్రియేట్ చేసింది. ఇక ఈ సినిమా నుంచి లేటెస్ట్ గా నీవల్లే నీవల్లే అనే సాంగ్ రిలీజ్ చేశారు. రఘురాం లిరిక్స్ అందించిన ఈ సాంగ్ ను స్టార్ సింగర్ సిద్ శ్రీరామ్ ఆలపించారు. సిద్ శ్రీరామ్ పాట పాడితే ఆ మ్యాజిక్ ఎలా ఉంటుందో తెలిసిందే. దానికి ఏమాత్రం తగ్గకుండా ఈ సాంగ్ ఉంది. 'తండేల్' సాంగ్ వీడియో కూడా యూత్ ఆడియన్స్ కి కనెక్ట్ అయ్యేలా ఉ



ంది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ జరుపుకుంటున్న ఈ సినిమా త్వరలో గ్రాండ్ గా రిలీజ్ చేయబోతున్నారు. ఈ సినిమాకు కుశేందర్ రమేష్ రెడ్డి కెమెరా మెన్ గా పనిచేస్తుండగా ఇంఫ్యూజన్ బ్యాండ్ ఈ సినిమాకు సంగీతం అందించారు. సినిమా టైటిల్ ఇంకా కాన్సెప్ట్ కొత్తగా ఉండేలా ఉంది కాబట్టి తెలుగు ఆడియన్స్ ఈ సినిమాను ఆకట్టుకునే ఛాన్స్ ఉంది. త్రిబాణధారి బార్బరిక్ టైటిల్ తోనే ఆడియన్స్ అటెన్షన్ రాబట్టిన మేకర్స్ సినిమా ప్రమోషన్స్ సాంగ్స్ తో మరింత బజ్ పెంచాలని చూస్తున్నారు. లేటెస్ట్ గా సినిమా నుంచి రిలీజైన సిద్ సాంగ్ మాత్రం మ్యూజిక్ లవర్స్ ని ఎట్రాక్ట్ చేస్తుంది.

# రేటు పెంచేసిన ఐశ్వర్యా రాజేష్

కోలీవుడ్ లో స్టార్ హీరోయిన్ గా తనని తాను నిలదొక్కుకుంది. టాలీవుడ్ లో తెలుగమ్మాయిలకు ఛాన్సులివ్వరని, ఇచ్చినా నిర్మాతలు చాలా కండిషన్స్ పెడతారని అంటుంటారు సీనియర్ హీరో రాజేష్ కూతురిగా ఇండస్ట్రీలోకి అడుగపెట్టిన ఐశ్వర్యా రాజేష్ పేరుకే తెలుగమ్మాయి కానీ అమ్మడు ఎక్కువ తమిళ సినిమాలే చేస్తుంటుంది. కోలీవుడ్ లో స్టార్ హీరోయిన్ గా తనని తాను నిలదొక్కుకుంది. టాలీవుడ్ లో తెలుగమ్మాయిలకు ఛాన్సులివ్వరని, ఇచ్చినా నిర్మాతలు చాలా కండిషన్స్ పెడతారని అంటుంటారు. అందుకే ఐశ్వర్య కోలీవుడ్ వెళ్లి అక్కడ సినిమాలు చేసుకుంటూ సెటిలైంది. గ్లామర్ పాత్రలకు దూరంగా ఉండే ఐశ్వర్యా రాజేష్ తన తండ్రి లెగసీని తెలుగులో కంటిన్యూ చేయాలనుకుంది కానీ అనుకున్న విధంగా ఆమెకు



అవకాశాలు దక్కక కోలీవుడ్ కు వెళ్లి అక్కడ కెరీర్ ను స్టార్ట్ చేసి తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. తన టాలెంట్ తో దాదాపు 50 సినిమాల్లో నటించిన ఐశ్వర్యా రాజేష్,

నివాస్ న్యూస్

# సూపర్ హాల్ లో నేహాశర్మ కైపెక్కిస్తుందే!



నేహా శర్మ అందాల సరాగాల గురించి చెప్పాల్సిన పనిలేదు. బ్యూటీ సామాజిక మాధ్యమాల్లో వెల్లువలా విరుచుకుపడుతుంది. ఇన్ స్టాగ్రామ్.. ట్విట్టర్ వంటి మాధ్యమాల్లో రెగ్యులర్ గా టచ్ లో ఉంటోంది. నిరంతర ఫోటోషూట్లతో సెల్ఫీ షూట్లతో హీటెక్కిస్తుంటుంది. గడిపేస్తోంది. యూత్లో ఎప్పటికప్పుడుడు చర్చకొస్తుంటుంది. రేర్ గా సిస్టర్ ఐశాశర్మతోనూ ఫోటో సెషన్స్ లో పాల్గొంటోంది. అక్కా-చెల్లి ఇద్దరు కలిసి అందాల దాడికి దిగారంటే? ఆ కథ వేరుగా ఉంటుంది. అయితే ఈసారి అంతటి సాహసానికి పూనుకోలేదు. నేహా శర్మ సోలోగానే అందాల విందు చేసింది.